302642

ఆంధ్ర గ్రంథమాల ప్రచురణలు

రాజు - పేద " రు 2—00
హాకీ జెర్సీపిక " 2—00
డాన్ క్విక్ నెబ్ " 2—00

పైమ కొద్దిగా మన్నుపి . . . తంపడుడ
స్టాంపు, పోస్టేజి, రిజిస్ట్రేషనులు వత్యేకము. రిజిస్టర్డుగా
పంపవలసినచో, దగ్గరి రైల్వేస్టేషన్ తెలుపవలెను.

మేనేజరు. ఆంధ్ర గ్రంథమాల,
7, తంబుచెట్టివీధి, మద్రాసు—1.

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. No. H: 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO పంపుటం 53. సంచిక 304

ఆంధ్రపత్రిక చందా వివరాలు

			మామా ద్వారా
నెమ్మది	0—12	—	0—16
ఆదివారం చందిక	0—15	—	0—20
	నామ ద్వారా	—	విజేతల ద్వారా
1 సంవత్సరం	51—00	—	44—00
6 నెలలు	25—50	—	22—00
3 నెలలు	12—75	—	11—00
1 నెల	4—25	—	3—75

గమనిక :— మా మ్యూనీ విజయంవద్ద చందాలు ముందుగా చెల్లించవలెనో వి రేటు వర్తించును.

విజయవాడ. మంగళవారం 7-2-1967 THE ANDHRA PATRIKA MORNING ✻ 6 పుటలు 12 పైసలు

చైనా రష్యాల సంబంధాలు ఏక్షణంలోనైనా విచ్ఛిన్నమయ్యే సూచన

మాస్కో హెచ్చరికకు బదులుగా చైనా ఎదురు హెచ్చరిక పరిణామం

తమ సహనం కూడా పరిమితమైనదనని పెకింగ్ జవాబు

మాస్కో, ఫిబ్రవరి 6:

పెకింగ్‌లో జరిగిన సోవియట్ వ్యతిరేక ప్రదర్శనలను ఖండిస్తూ క్రెమ్లిన్ చేసిన హెచ్చరికకు ప్రతిగా చైనా ఒక ప్రకటన చేయడంతో, ఉభయ దేశాల దౌత్య సంబంధాలు విచ్ఛిన్నమయ్యే అవకాశాలు మరింతి హెచ్చయ్యాయి.

క్రెమ్లిన్ ప్రకటనపై చైనా ప్రభుత్వం చేసిన హెచ్చరికను పెకింగ్ రేడియో, చైనా అధికార వార్తా సంస్థ ప్రసారం చేశాయి. చైనా, సోవియట్ సంబంధాలు బాగా దెబ్బ తినిపోవడానికి అధికారంలో ఉన్న సోవియట్ రివిజనిస్టుల నుటాయే కారణమని ఈ హెచ్చరికలో పేర్కొన్నారు.

చైనీయుల విగ్రహానికి ఒక పరిమితి ఉన్నదనికూడా యీ ప్రకటనలో తెలిపారు.

చైనాలో వడకొండు రోజులపాటు కొనసాగిన సోవియట్ వ్యతిరేక సాక్షేతల అనంతరం పెకింగు గురుత్రాత్రి యీ ప్రకటన చేసింది.

సరిహద్దు ప్రాంతాలలో రష్యా దళాలపట్ల చైనీయులు ఆందోళన చెందుతున్నట్లు ఈ ప్రకటన వ్యక్తపరచింది.

గత శుక్రవారంనాడు మాస్కోలో చైనా రాయబారి కార్యాలయంపై సోవియట్ భద్రతా సిబ్బంది దాడి చేయడం "చైనా సార్వభౌమాధికారం మీద బాహాటంగా జరిగిన అతిక్రమణ" అని యీ ప్రకటనలో ఆక్షేపించారు.

మామూలు దుస్తులు ధరించిన 70మంది సోవియట్ సిబ్బంది రాయబారి కార్యాలయంలో అక్రమంగా ప్రవేశించి, 31 మంది చైనా దౌత్య సిబ్బందిని దారుణంగా కొట్టారనీ, సాటిగ్రాఫ్‌లు ప్రదర్శించిన ఆరు సినిమాలను ధ్వంసం చేశారనీ కూడా యీ ప్రకటనలో ఆరోపించారు.

సోవియట్ స్త్రీలు, పిల్లలతోకూడిన మొదటి జట్టు పెకింగ్‌నుంచి నిన్న మాస్కోకు రావడంతో చైనా, సోవియట్ సంబంధాలు క్షీణదశకు వచ్చాయని పి. టి. ఐ. విలేకరి తెలియజేస్తున్నాడు.

సోవియట్ పౌరులకు వ్యతిరేకంగా పెకింగ్‌లో జరిగిన అత్యాచారాలపట్ల మాస్కోలో తీవ్రమైన ఆగ్రహం వ్యక్తం అవుతోంది.

ఈ విషయంలో సోవియట్ నాయకులు గణనీయమైన వోర్పు, చాకచక్యం ప్రదర్శిస్తున్నారని విదేశ పరిశీలకులు అంగీకరిస్తున్నారు.

చైనా నాయకులు ఏదో విధంగా తమ ఉభయ దేశాల మధ్య దౌత్య సంబంధాలు విచ్ఛిన్నం కావాలని చూస్తున్నారనీ, అంతేకాక సోవియట్‌నాయకులు ఇంతవరకూ వారికి అలాంటి ఆస్కారం యివ్వలేదని కూడా యీ పరిశీలకులు భావిస్తున్నారు.

చైనీయులు గత పదిరోజులుగా మాస్కోలో సహితం రష్యా నాయకులను పనిష్ట్‌లుగా అభివర్ణిస్తున్నారు. ఇవి వారికి ఎంతమాత్రం హింసలాగాదిగా ఉంది. పిట్లర్‌తో పాసిజంకు వ్యతిరేకంగా జరిగిన యుద్ధంలో రెండుకోట్ల మంది పౌరులను కోల్పోయిన రష్యా యీ నిందను సహించలేకుండా ఉన్నది.

చైనా రాయబార కార్యాలయం ప్రవేశగోడకు గ్రక్కిన ఉన్న పోస్టర్లను పదాన్ని వ్రాసినందుకు అన్యాయం దానికి తొలగించారు.

గత కొన్ని సంవత్సరాలుగా చైనీయులు, రష్యన్‌లు ఒకరినొకరు 'భాయా భాయా' అనుకుంటూవచ్చారు. అలాంటి చైనీయులు యిప్పుడు భారతీయులం కొందరు రష్యన్‌లకు ఆగ్రహం, రివాలం కలిగిస్తున్నాయి. "మేము వారికి అంత చేశాముకదా, ఇప్పుడు వారు చేసేది యిదా" అని వారంటున్నారు.

మాస్కోలోని చైనా రాయబార కార్యాలయం గత వారంలో రెండుసార్లు విదేశ పత్రికా విలేకరులతో గోష్ఠిని ఏర్పాటు చేసింది. ఈ రెండింటిలోనూ కూడా చైనాలో ఇప్పుడు రష్యాకు వ్యతిరేకంగా వ్యక్తం అవుతున్న రోషాన్ని చైనా అధికారులు ప్రదర్శించారు. వారు విడుదల చేసిన ప్రకటనలో కూడా కొన్ని అభ్యంతరకర వాక్యాలు, మాటలు విస్తారంగా ఉన్నాయి.

చైనావారి యీ చర్య భారతీయ పత్రికా విలేకరులకు ఆశ్చర్యం కలిగించకపోయినా, పాశ్చాత్య విలేకరులు మరో యితర దేశాలవారికి మాత్రం విభ్రాంతి కలిగించింది.

చైనా రాయబార కార్యాలయంలో నిన్న జరిగిన పత్రికా గోష్ఠిలో సోవియట్ నాయకులను, ప్రజలను 'ఫాసిస్ట్'లని, 'భగ్గు'లని అభివర్ణించడం జరిగింది.

రష్యాకు చైనా నిరసన

టోక్యో, ఫిబ్రవరి 6 : జనవరిలో 25, ఫిబ్రవరి 3వ తేదీన మాస్కోలో చైనా విద్యార్థులు, దౌత్యోద్యోగులపై దౌర్జన్య చర్యలు జరిపినందుకు రష్యాకు చైనా ప్రభుత్వం నేడు తీవ్ర నిరసన తెలిపింది.

పెకింగ్ రేడియో ఒక ప్రకటన చేస్తూ, ఈ సంఘటనలు కమ్యూనిస్టు చైనా ప్రభుత్వానికి, ప్రజలకు "తీవ్రమైన సవాలు" వంటివని పేర్కొన్నది.

జనవరి 23వ తేదీన చైనా విద్యార్థులపై దాడికి, ఫిబ్రవరి 3వ తేదీన చైనా దౌత్య కార్యాలయంపై దాడికి సోవియట్ ప్రభుత్వం సాయుధ పోలీసులను ఉపయోగిస్తున్నదని పెకింగ్ ప్రభుత్వం తన ప్రకటనలో ఆరోపించింది.

అమెరికా సామ్రాజ్యవాదం మద్దతులో ఈ చర్యలు జరిగినట్లు ఆరోపించింది. (యు. ఎన్. ఐ)

లీషాపీ చీ పదవులకు ఉద్వాసన

టోక్యో, ఫిబ్రవరి 6: చైనా అధ్యక్షుడు లీషావ్‌చీ, చైనా కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి టెంగ్ సియావోపింగ్‌ల అధికార పదవులన్నింటి నుంచి తొలగించినట్లు దౌత్య వర్గాల ద్వారా తెలియవచ్చిందని పెకింగ్‌లోని జపాన్ విలేకరి వ్రాస్తున్నాడు.

లీషావ్‌చీ, టెంగ్‌సియావోపింగ్‌ల పదవీచ్యుతికి సంబంధించిన వార్తను చైనా రాజధానిలో ఉన్న జపాన్ విలేకరులు (అసిసిఎటెడ్ పత్రిక విలేకరులు) పంపించారు. ఈ కారణంగానే గత ఆగస్టులో పార్టీ కేంద్ర సంఘం విస్తృత సమావేశం జరిగినప్పటి నుంచి ఈ ఇద్దరు వ్యక్తులు తమ విధులను నిర్వహించడం లేదని, వ్యాయశాస్త్రీత్యా జాతీయ పీపుల్స్ కాంగ్రెస్ లీషావ్‌చీని పదవీచ్యుతుని చేయడానికి ఇష్టం లేని మావో "కమ్యూనిస్ట్" పద్ధతి ప్రవేశపెట్టినట్లు తెలుస్తున్నది.

సార్వత్రిక ఎన్నికలలో పుంజుకుంటే పాలెట్ పెట్టెలను నా. అక్రమంగా దీనిని తెరవడానికి వీలులేకుండా లన్ని జాగ్రత్తలు తీసుకుని ఈ పెట్టె తయారు చేశారు. ఇటువంటివి దేశ వ్యాప్తంగా 12 లక్షల పెట్టెలు ఈ ఎన్నికలలో ఉపయోగిస్తారు. 'వాటర్‌మార్క్' గల కాగితంతో ఈ పెట్టెను సీలుచేస్తారు. పెట్టె తెరిస్తే సీలు పాడవుతుంది. కనుక తేలికగా కనుక్కోవచ్చు.

కీలకదశకు చేరిన ప్రపంచ పరిణామాలు

లండన్ రాగానే శ్రీ కోసిగిన్ ప్రకటన: సమస్యల పరిష్కారంలో బ్రిటన్ పాత్రపట్ల ఆశాభావం

లండన్, ఫిబ్రవరి 6 :

ప్రపంచంలో పరిణామాలు ప్రస్తుతం "కీలకమైనదశకు" చేరుకొన్నాయని ఈ సమయంలో బ్రిటన్ ప్రముఖమైన పాత్రను నిర్వహించవచ్చునని సోవియట్ ప్రధాని శ్రీ అలెక్సీ కోసిగిన్ నేడిక్కడ ప్రకటించారు.

బ్రిటన్‌లో అధికారపూర్వకంగా పర్యటన జరపడానికి శ్రీ కోసిగిన్ నేడిక్కడకు వచ్చారు. విమానాశ్రయంలో జరిగిన సభలో శ్రీ కోసిగిన్ మాట్లాడుతూ, బ్రిటన్ ప్రధాని శ్రీ హెరాల్డ్ విల్సన్‌తోను, ఇతర మంత్రులతోను చర్చలు జరపడానికి తాను ఆత్రుతతో ఎదురు చూస్తున్నానన్నారు.

ద్వితీయ ప్రపంచ సంగ్రామాన్ని గురించి శ్రీ కోసిగిన్ ప్రస్తావిస్తూ, నాజీ జర్మనీపై జరిపిన యుద్ధంలో బ్రిటన్, రష్యన్ ప్రజలు చేయీచేయి కలిపి వ్యవహరించారన్నారు.

బ్రిటన్ ప్రధాని శ్రీ హెరాల్డ్ విల్సన్ రష్యా ప్రధానికి స్వాగతమిస్తూ, ప్రపంచంలో శాశ్వత శాంతిసాధనకు రెండు దేశాలు కలసి కృషిచేయాలన్న కోసిగిన్ అభిప్రాయంతో తాను ఏకీభవిస్తున్నానన్నారు.

శ్రీ కోసిగిన్ బ్రాల్ రిడ్జ్‌హౌటలోని బసచేస్తున్నారు. అక్కడ 300 మంది అతిథులకు స్వాగతమిచ్చారు. కొందరు ఉత్కేయన్న 'ఉర్రా' యన్ మంచి మాస్కో దూత్రాలదూరులు పైదాలగాని, వియత్నాంలో యుద్ధాన్ని నిలపాలి" అంటూ నినాదాలు చేశారు.

మాస్కోలో చైనా వ్యతిరేక ప్రదర్శన

పెకింగ్‌లోని సోవియెట్ పౌరులపై అత్యాచారంపట్ల రష్యన్ కార్మికుల నిరసన

మాస్కో, ఫిబ్రవరి 6

పెకింగ్‌లో సోవియెట్ పౌరులపై జరుగుతున్న అత్యాచారానికి నిరసన తెలియజేయడంకోసం అనేక మంది రష్యన్ కార్మికులు నేడు ఇక్కడి చైనా రాయబార కార్యాలయం ముందు గుమికూడి ప్రదర్శన జరిపారు.

ప్రదర్శన శాంతియుతంగాను, క్రమశిక్షణ రీతిని, సోవియెట్ విదేశాంగశాఖకు దానిని తెలుపుతుంది. అయినా రష్యన్ చైనా రాయబార కార్యాలయం గేట్లదగ్గరకు ఎవ్వరికి పోలీసులగాలు అక్కడ సిద్ధంగా వున్నాయి.

'పెకింగ్‌లోని సోవియట్ పౌరులపట్ల జరుగుతున్న అత్యాచారం, దుష్ప్రచారాలకు మేము నిరసన తెలుపుతున్నాము' అనే బ్యానర్‌ను కార్మికులు ప్రదర్శించారు.

15—20 మంది కార్మికులు గుంపుగా కూడి, నిరసనపత్రాన్ని అందజేయడానికి ప్రయత్నించగా, చైనా అధికారులు తిరస్కరించారు.

పెకింగ్‌లో గత 12 రోజులుగా జరుగుతున్న రష్యావ్యతిరేక ప్రదర్శనలకు వ్యతిరేకంగా మాస్కోలో రష్యన్లు ప్రదర్శన జరపడం ఇదే మొదటిసారి.

చైనానుంచి మాస్కోకు 100 మంది మహిళల ఆగమనం

మాస్కో, ఫిబ్రవరి 6 : పదిమంది రష్యన్ మహిళలు, బాలలు నేడు చైనానుంచి ఇక్కడకువచ్చారు. దౌత్య ప్రతినిధి భార్యలు పెకింగ్‌లో ఉద్రేకపూరితంగా ఎత్తిచూపారు.

[illegible] విమర్శించడం అవసరమని భారత అధ్యక్షుడు [illegible] అన్నారు. [illegible] ఒక సంయుక్త ప్రకటన [illegible]

'స్వతంత్రులుగా పోటీచేసే కాంగ్రెస్ వారికి ధరావతు కూడా దక్కకూడదు'

శ్రీ సంజీవరెడ్డి ఉద్బోధ : కాంగ్రెస్ పార్టీకి కాంగ్రెస్ వాదుల నుండే ప్రమాదం ఘటిల్లుతోందని హెచ్చరిక

విజయవాడ, ఫిబ్రవరి 6 :

కాంగ్రెస్‌పార్టీ ఇప్పుడు కాంగ్రెస్ వారినుండే ప్రమాదం ఎదుర్కొనవలసి వస్తున్నదని, స్వతంత్రులుగా ఈ ఎన్నికలలో పోటీ చేస్తున్న కాంగ్రెస్‌వారికి ధరావతుకూడా దక్కకుండా ఓడించాలని కేంద్ర రవాణా పౌర విమానయాన శాఖల మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఇవాళ ఇక్కడి రైస్‌మిల్లర్ హాలులో జరిగిన సభలో హెచ్చరించారు.

ఈ సమావేశానికి ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ తిరువాంకృష్ణప్రసాద్ కూడా హాజరైనారు. శ్రీ కె. ఎల్. ఎన్ ప్రసాద్ అధ్యక్షత వహించిన యీ సభలో శ్రీ సంజీవరెడ్డి ప్రసంగిస్తూ యీ వర్గం ఆ వర్గం అనే విచక్షణ లేకుండా కాంగ్రెసు ఇండిపెండెంట్లకు ఓటు వేయకుండా ఓడించాలని ఉద్బోధించారు. వారు చెప్పారు. వీరు చెప్పారని చెప్పుకోవటంకు మోసపోకూడదని హెచ్చరించారు. అటువంటి యిండిపెండెంట్లకు బుద్ధి చెప్పమని హితవు చెప్పారు.

కాంగ్రెసుకు యీనాడు అతి క్లిష్ట పరిస్థితిలోవుంది. చరిత్ర గమనమేహద్దే పరిస్థితులు యీ నాడు ఏర్పడ్డాయి అన్నారు. కాంగ్రెసుకు యీనాడు ప్రతిపక్షాలపోటీయే లేదు. కాంగ్రెస్ వారినుండే పోటీ. ఒక నియోజక వర్గానికిపోటీ ఒకవర్గ స్వతంత్ర అభ్యర్థి. ఏరో నియోజక వర్గానికి పోటీ రెండవగ్రూపు స్వతంత్రఅభ్యర్థి పోటీ చేస్తున్నారు.

ఈ పోటీలో వలకాంగ్రెసు నాశనం అయే ప్రమాదం ఏర్పడింది.

కాంగ్రెస్ లేంది ఎవరెక్కడ వుంటాం. మనం గెలిస్తేకదా నాయకత్వానికి పోరాటం. పోరాడటానికైనా మనం గెలవాలి కదా. కాంగ్రెసు వుంటేకదా మనం గెలిచేది? అని ప్రశ్నించారు.

కాంగ్రెసుకు ప్రమాదం అంటే దేశానికే ప్రమాదం అన్నమాట. ఈ ప్రమాదాన్ని కాంగ్రెసువారే గుర్తించలేకపోతే యిక ఎవరు గుర్తిస్తారు? అని ప్రశ్నించారు.

ఇది చాలా తప్పు పాపం. నైతికంగా క్రమశిక్షణ పోతుంది. ఒక నియోజకవర్గంలో కాంగ్రెసుకు వోటువేయమనిఆ వక్కనియోజక వర్గంలో కాంగ్రెసుకుకాదు ఎవరో అభ్యర్థికి ఓటు చేయమని చెబితేయిక కాంగ్రెసు ఎలా గెలుస్తుంది? ఎంతోకాలంగా ఐక్యతకావాలని చెపుతున్నా. కార్యకర్తలలో ఐక్యత వుంటేకదా నాయకత్వం వుండేది!

మిగతా 2వ పేజీలో

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు తిరిగి రు. 1 కోటి ఋణం

కేంద్రంచే మంజూరు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 : ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టుపై ఖర్చుపెట్టడానికిగాను కేంద్రదనిటిపొదల, విద్యుచ్ఛక్తి మంత్రిత్వశాఖ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి మరో కోటి రూపాయలు ఋణాన్ని మంజూరుచేసింది. దీనితో 1955—56 నుంచి కేంద్రం నాగార్జునసాగర్ ప్రాజెక్టు కోసం మంజూరుచేసిన ఋణం మొత్తం 124—16 కోట్ల రూపాయలు అయింది. ఈ కొత్త ఋణానికి పాలకు 5.75 శాతం వడ్డీ ఉంటుంది.

ఉత్తరప్రదేశ్ ఎస్.జి.ఓ.ల సమ్మె విరమణ

ప్రభుత్వంతో ఒప్పందం ఫలితం

లక్నో, ఫిబ్రవరి 6 . 62 రోజులుగా సాగుతున్న ఉత్తర ప్రదేశ్ ఎస్. జి. వోల సమ్మె నేడు విరమింపబడింది సంయుక్త కార్యాచరణమండలి ప్రధాన కార్యదర్శి శ్రీ పి. ఎన్. శుకుల్ ఈ మధ్యాహ్నం ఉద్యోగుల సమావేశంలో ఈ విషయం ప్రకటించారు.

ఉద్యోగుల నాయకులకు ముఖ్యమంత్రి శ్రీమతి సుచేతాకృపలానీకి మధ్య జరిగిన అనేక సమావేశాల అనంతరము ఈ ప్రకటన వెలువడింది.

ఉద్యోగులకు, ప్రభుత్వానికి కుదిరిన ఒప్పందం ప్రకారము ఉద్యోగుల కరువు భత్యము పెంపుదల విషయాన్ని పరిశీలించడానికి రాష్ట్రప్రభుత్వము ఏర్పాటుచేసిన సంఘాన్ని వీలైనంత త్వరలో తాత్కాలిక నివేదికను సమర్పించవలసిదిగా కోరతారు.

దినవారి కూలీలకు కూలి రేటుకూడా హెచ్చిస్తారు. రాష్ట్ర రోడ్డు నిర్వహణశాఖలో పనిచేసేవారికి ఇతరులకు ఇది లాభిస్తుంది.

ఉద్యోగులను ఇబ్బందులపాలు పెట్టడం జరగదనీ, హింసాత్మక చర్యలలో అరెస్టు అయినవారిని మినహా, తక్కిన ఉద్యోగులపై కేసులను ఉపసంహరించుకుంటామనీ ప్రభుత్వము హామీ యిచ్చింది.

ముఖ్యమంత్రికి ఉద్యోగుల నాయకులు శ్రీ ఆర్.పి. శర్మ, శ్రీ టి.కె. ఘోష్, శ్రీ పి.ఎన్. శుకుల్ ఒక లేఖ వ్రాస్తూ, సమ్మెను విరమించాలని ఉద్యోగులందరికీ పిలుపునిచ్చినట్లు తెలిపారు. ఉద్యోగుల సంయుక్త మండలి విశ్వసించిందని, ఉద్యోగాలలో తిరిగి చేరడానికి రేపటివరకు గడువు ఇవ్వాలని అన్నారు.

దీనికి శ్రీమతి కృపలానీ సమాధానం ఇస్తూ, ప్రభుత్వము తన ఉద్యోగులపట్ల కటినంగా వ్యవహరించదని చెప్పారు. హింసాత్మక చర్యలకు సంబంధించని ఉద్యోగులందరిపైనా కేసులను ఉపసంహరించుకుంటామని ఇది వరకే ప్రభుత్వము ప్రకటించినట్లుకూడా పేర్కొన్నారు.

రాష్ట్రాల వాల్గవ ప్రణాళిక పెట్టుబడి

రూ. 7071.7 కోట్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 : రాష్ట్రప్రభుత్వాల వాల్గవప్రణాళిక పెట్టుబడి మొత్తం రు. 7071.7 కోట్ల రూపాయలుగా ఉంది. తృతీయ ప్రణాళికలో ఈ మొత్తము 4147.7 కోట్ల రూపాయలు. ఈ విషయం ప్రణాళికా సంఘం నేడు విడుదలచేసిన ప్రకటనవల్ల వెల్లడయింది. పశ్చిమబెంగాల్ మినహా అన్ని రాష్ట్రాల ప్రణాళిక పెట్టుబడులను ఖరారుచేసి ఇదివరకే ప్రకటించి ఉన్నారు.

పశ్చిమబెంగాల్ ప్రణాళికా పెట్టుబడిని తాత్కాలికంగా రు. 538 కోట్లగా నిర్ణయించారు. ఇందులో 245 కోట్ల రూపాయలు కేంద్రమంచివిమిగిలినసొమ్మును రాష్ట్రంలోని వనరుల నుంచి రాబట్టుతారు.

ఢాకాకు రూ 14 కోట్ల ఇటలీ ఋణ సహాయం

నాల్గవ ప్రణాళికలో ఎరువుల ఉత్పత్తికి మంజూరు: కొత్తగూడెంకర్మాగారం స్థాపన నిల్చిపోయేసూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 :

ప్రభుత్వ రంగంలోని బరౌనీ, నాంగూప్ ఎరువుల కర్మాగారాలకు కావలసిన విదేశ మారకద్రవ్యం అవసరాలను తీర్చేందుకుగాను 41 కోట్ల రూపాయల మేరకు వాణిజ్య ఋణాలను మంజూరు చేయడానికి ఇటలీ ప్రభుత్వం భారత ప్రభుత్వానికి తన సంసిద్ధతను తెలియజేసింది.

ఈ రెండు కర్మాగారాలకు విదేశీమారక ద్రవ్యంతోగల లోటును భర్తీచేయడంకల్లను మరి పెక్కు ఇతర సంస్థలకు అనుమతి పత్రాలను జారీచేయడంవల్లను, మొత్తము ఎరువుల ఉత్పాదన స్థోమతు నాల్గవ ప్రణాళికాంతానికి 27 లక్షల టన్నులకు చేరుకోగలదని భావిస్తున్నారు. పి.టి.ఐ. వార్తాసంస్థ ఇంకా ఇలా తెలియజేస్తోంది.

నాల్గవ ప్రణాళికలో ఎరువుల ఉత్పాదన స్థోమతును 24 లక్షల టన్నులుగా నిర్ణయించారు. ఇందులో నాల్గవ ప్రణాళికాంతానికి సంక్రమించిన ఎరువుల ఉత్పత్తి 16 లక్షల టన్నుల మేరకు జరుగగలదని కొత్తగా అధికారయుతంగా అంచనా వేశారు.

భారత ప్రభుత్వ అధికార ప్రతినిధి పేర్కొంటూ ఈ విషయాలను వెల్లడిస్తూ ఉత్పాదక స్థోమతు ఒకటి రెండు లక్షల టన్నులకు పెరగవచ్చునన్నారు. 24 లక్షల టన్నుల స్థోమతును సాధించడంలో ప్రభుత్వ ప్రయత్నాలు రంగానికు సమాదేశాన్ని భాగస్వామ్యం ఉంటుందన్నారు.

అన్ని కర్మాగారాలు ఉత్పత్తిని ప్రారంభించినప్పుడు అయితే పంచవర్ష ప్రణాళిక మొదటి సంవత్సరంలో 20 లక్షల టన్నుల ఎరువుల ఉత్పత్తిసాధనకు భావిస్తున్నారు. నాల్గవ ప్రణాళిక ఆఖరు సంవత్సరంలో 16 లక్షల టన్నులనుంచి 17 లక్షల టన్నుల ఎరువు ఉత్పత్తి ఉండగలదు.

కోచిన్, నాంగ్వార్, గోవా, హల్దియా మంగళూరులలో ఎరువుల కర్మాగారాలను నెలకొల్పడానికి పెక్కు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు.

కొత్తగూడెం ఎరువుల కర్మాగారం విషయంలో దాని స్థాపకులు విదేశీమారకద్రవ్యాన్ని పొందలేకపోయినందువల్ల ఆ కర్మాగారం స్థాపన జరుగకపోవచ్చునని ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు.

ప్రభుత్వరంగంలో కొత్తగా ఒరిస్సాలోని, కొచ్చిన్ కర్మాగారాలుగాక, నామ్‌రూప్ కర్మాగారంవిస్తరణను, జలపుత్రలో ఎరువుకర్మాగారం స్థాపనకు ప్రభుత్వము ఆమోదించింది. రామపుర రెండింటికి ఒక్కొక్కదానికి 50 కోట్ల రూపాయలు వ్యయమవుతుంది. ఇటీవలనుంచి ఒక్కొక్కదానికి 22 కోట్ల రూపాయల చొప్పున మొత్తం రెండింటికి 44 కోట్ల రూపాయలు ఋణం లభిస్తుందని ఆయన తెలియజేశారు.

నాల్గవ ప్రణాళికలో ఎరువుల ఉత్పత్తి లక్ష్యాలను సాధించడానికి తగిన నిధులు లభ్యం అయ్యేటట్లు చూడగలమని హామీ లభించినదని, ఆయన తెలిపారు. దీనితోపాటు మిగిలిన రకాల ఉత్పత్తి కార్యక్రమాన్నికూడా ఎరువులు, రసాయనాల మంత్రిత్వశాఖ చేపట్టనున్నదని ఆయన అన్నారు.

1967—68 లో గోరఖ్‌పూర్, నామ్‌రూప్ (మొదటి దశ) కోయంబేడులోని ప్రభుత్వ రంగం ఎరువుల కర్మాగారాలు విశాఖపట్నంలో ప్రయివేట్‌రంగం కర్మాగారాలు ఉత్పత్తిని ప్రారంభించగలవని భావిస్తున్నారు.

బొంబాయి, ఫిబ్రవరి 6 : బొంబాయి రేవులో నమ్మదేశస్థుల నౌకలు జరుపుతున్న ఆపోకలను, హజ్ యాత్రికులను పడవ మీద నేటిరాత్రి ప్రకటించారు.

నాగార్జునసాగర్ వద్ద పోలీస్ కాల్పులు

హైదరాబాద్, ఫిబ్రవరి 6 : నీటిపారుదల సౌకర్యానికి ఉపయోగించే చెరువు తూములకు అడ్డుపడ్డ నిరసనకారులపై నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ వద్ద పోలీసులు నేటి సాయంత్రం సుమారు రబ్బరుగుళ్ళు, బాష్పగోళాలను ప్రయోగించారు. కాల్పులకన్న ఎట్టిప్రాణనష్టం జరుగలేదని నేటిరాత్రి ఇక్కడకు చేరిన అధికారవర్గాలు తెలియజేస్తున్నాయి.

— — ం — —

ఉత్తరవియత్నాంపై బాంబులదాడి నిలిపివేత

భారత-ఆఫ్ఘనిస్తాన్ సంయుక్త ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 : [illegible] ఉత్తర వియత్నాం [illegible] ప్రయత్నాలు [illegible] ఆపివేయడం [illegible] ఆఫ్ఘనిస్తాన్ [illegible] ఒక సంయుక్త ప్రకటన [illegible]

ఏజెంట్లు కావలెను

ధారాళమైన కమీషన్ పద్ధతిపై ప్రొప్రైటరీ పిల్స్, కాటన్‌కాన్వెల్లు, టెలిస్కోపులు, పర్సులు, స్టీల్ సామానులకై కావలెను V.Jayam & Co Post Box-21 Bhavan Road

మెడికల్ రిజిస్ట్రేషన్

హోమియోపతిక్‌డాక్టర్లుగా రిజిస్ట్రేషనుకై హిందీ లేక ఇంగ్లీషులో మాకు వ్రాయండి Board of Homeopathic Practitioners Punjab, Fazilka (Punjab)

బోదజ్వరనివారిణి (లిక్విడ్)

సర్వ విధ జ్వరములకు సాటిలేని దివ్యఔషధము.

ధన్వంతరీ ఔషధాలయం,

కాకినాడ.

వ్యాపారము

రు. 110/—విలువగల నేషనల్ బ్రాంచ్ రిజిస్టర్ క్రియించి వెలకురు. 500/—సంపాదించండి. వివరములకు మరియు నమూనా బ్రాంచ్‌కొరకు వ్రాయండి. Verma & Co. (A P.M) P. B. 1222, Delhi—6.

పేరు మార్పు

శ్రీ బుర్జబజారు ఎర్ గోవర్ధన్ వయస్సు 20 సంవత్సరములు హెల్త్ అసిస్టెంట్, ఖమ్మం హెల్త్ ఆఫీస్, జిల్లా & తాలూకా ఖమ్మం అను నేను నాయొక్క ఎస్సెస్సెల్సీ పై పేరును భాస్కరరావ్‌గా మార్చుకొనుచున్నాను.

మెషినరీ

మీఖనసరములన్నింటికి మిక్కిలి వ్యాయమైన ధరలలో (సింటెగు మెషినరీ మరియు సంట్రిఫ్యూగల్ కంపెనీస్ (వజరం) పొందుటకు హెచ్. ఎమ్.సి. వారిలోసంప్రదించండి. హిందూస్థాన్ మెషిన్ క్రాఫ్ట్, 159/160, బజార్ స్ట్రీట్, మద్రాసు—1.

చిత్తూరు అడిషనల్ జిల్లాజడ్జి కోర్టులో E 1/66—OP 23/57

మనువుదారు—D.H: కె. వెంకటమ్మ. ప్రతివాది—J.D: కె. వెంకటరెడ్డి.

సేలం నోటీసు

పై నెంబరులో మనవుదారు ప్రతివాది యొక్క స్థావరపత్రములను, చిత్తూరుజిల్లా, పుత్తూరు తాలూకా, బొమ్మంబండ్ల గ్రామములోని భూములను, సీలముచుకొచ్చి 13—2—67 తేదీనాడు పై కోర్టులో వేలం వాయిదా వేయబడియున్నది. వేలములోసవాలు చేయువారు అధోశాఖార్థులకు వచ్చి సవాలు చేయవచ్చును.

చిత్తూరు, 1-2-67 } జి వి నరసింహం, మనువుదారుతరపు అడ్వకేటు.

దక్షిణ మధ్య రైల్వే

ప్రయాణికుల ఛార్జీలు మరియు ఫ్రేట్లు రవాణా, లగేజి ఛార్జీలు తిరిగి యిచ్చేందుకు సంబంధించిన క్లెయిములు.

1—10—1966 న అటు తర్వాత విజయవాడ, హౌరా డివిజనులలోని స్టేషన్ల వద్ద వసూలు చేయబడిన ఛార్జీలు మరియు రవాణా ఛార్జీలు తిరిగి వెనుకకు తీసుకొనుట విషయమై క్లెయిములను చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్ (రీఫండ్స్ సెల్) దక్షిణ రైల్వే, తిరువిరాపల్లి వారికి వ్రాతమూలకముగా తిరిగి ప్రకటించేతనకు దాఖలు చేయవలయునని, ఈ రైల్వేజోను ఏర్పాటుకు ముందుగా వ్రతికి ప్రకటనలు జారీ చేసియున్నదు, నడరు క్లెయిములు చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్, దక్షిణ మధ్య రైల్వే సికిందరాబాద్ వారిపేర పంపబడుతున్నవి.

2. పై తెలిపినవాటికి సంబంధించిన క్లెయిములు మరల తెలియజేసేవరకు సికిందరాబాద్‌కాకుండా దయచేసి తిరువిరాపల్లికి వ్రాయవలసినదిగా కోరడమైనది.

చీఫ్ కమర్షియల్ మేనేజర్

సికిందరాబాద్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఎంప్లాయ్‌మెంట్ నోటీసు

నిర్ణీత దరఖాస్తు ఫారములో (1) సెకండరీ గ్రేడ్ టీచర్లు (2) హైయ్యర్ గ్రేడ్ టీచర్లు (3) గ్రేడ్ II తెలుగుపండితులు (4) గ్రేడ్ II హిందీపండితులు (స్త్రీలు మాత్రము) (5) డ్రాయింగు టీచర్లు (6) డ్రాయింగు—మరియు— కుట్టు టీచర్లు (స్త్రీలు మాత్రము) (7) గ్రేడ్ II ఫిజికల్ ట్రెయినింగ్ ఇన్‌స్ట్రక్టర్లు (8) సంగీతము ఉపాధ్యాయులు (స్త్రీలు మాత్రము) (9) క్రాఫ్ట్ ఉపాధ్యాయులు (స్త్రీలు మాత్రము) (10) మాన్యువల్ ట్రెయినింగ్ ఇన్‌స్ట్రక్టర్లు (కొయ్యపని) ఉద్యోగములకు ధరఖాస్తులు కోరబడు చున్నవి. ఈ ధరఖాస్తులు యీ క్రింది ఆఫీసులకు 28—2—1967 తేదీన లేక అంతకుముందుగా చేరునట్లు పంపవలెను. ఇతర షరతులకు మరియు ధరఖాస్తు ఫారములు వగైరాలకు 29—12—1966 తేదీగల ఆంధ్రప్రదేశ్ గజిట్‌నందు ప్రకటింపబడిన నోటిఫికేషన్ గమనింపవలెను. (సదరు 29—12—1966 తేదీగల ఆంధ్రప్రదేశ్ గజిట్‌నందు ప్రకటింపబడిన ధరఖాస్తులు అందుకొను ఆఖరుతేదీని మాత్రము 28—2—67 వరకు పొడిగింపడమైనది.

ఎస్. వీరయ్య దొరై,

జిల్లా విద్యాశాఖాధికారి

చిత్తూరు జిల్లా

నైఋతిచైనా అంతటా పార్టీ యంత్రాంగం పునర్వ్యవస్థీకరణ

టోక్యో, ఫిబ్రవరి 6

నైఋతి చైనాలో టిబెట్, యూనాన్‌తోసహా విస్తృత ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ యంత్రాంగాన్ని మావో సెటుంగ్ వ్యతిరేకులు తమ ఆధీనం చేసుకున్నారని నవచైనా వార్తాసంస్థ నేడు ప్రకటించింది.

చైనా కమ్యూనిస్టు పార్టీ నైఋతి విభాగం బూర్జువా ప్రముఖ శక్తులచేతులలో పడిపోయిందని క్వీచే రాష్ట్రంలోని మావో అనుకూల వర్గం ప్రధాన కార్యాలయం తెలిపినట్లు నవచైనా వార్తాసంస్థ ఒక రేడియో ప్రకటనలో తెలిపింది.

చైనా పరిపాలనా విధాన క్రమంలో, క్వీచే, యూనాన్, స్జెచాన్ రాష్ట్రాలు, స్వతంత్ర ప్రతిపత్తుకల టిబెట్ ప్రాంతాన్ని నైఋతి ప్రాంతంగా పేర్కొనడం జరిగింది.

చైనా కమ్యూనిస్టు పార్టీ నైఋతి ప్రాంతీయ సంఘం, మావో రాష్ట్ర మున్సిపల్ సంఘాల ఆదేశాలు ఖాతరు చేయవలదని మావో అనుకూల వర్గం విజ్ఞప్తి చేసింది.

క్వీచే రాష్ట్రంలో అధికారాన్ని తిరుగుబాటు దారులు స్వాధీనం చేసుకున్న అనంతరం ఫిబ్రవరి 3వ తేదీన మావో అనుకూల వర్గమైన క్వీచే రాష్ట్ర కార్మిక విప్లవవీరుల ప్రధాన కార్యాలయం పై విజ్ఞప్తి చేసింది' క్వీచే రాష్ట్రంలో అంతర్యుద్ధం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ అదికాక ప్రకటన వెలువడడంతోపాటు, షాంగ్హైలో మొదటిసారిగా పోటీ ప్రభుత్వం ఏర్పాటైనట్టు కూడా పెకింగ్‌లోని జపాన్ విలేకరులు సంపుతున్న వార్తలు తెలుపుతున్నవి.

క్వీచేలో మావో వ్యతిరేక వర్గం కాని ప్రజా విమోచన దళం నుంచి ఆయుధాలు, ప్రభుత్వం నుంచి రవాణాలు సంగ్రహిస్తున్నట్టు కూడా చైనా రేడియో ప్రసారంలో తెలియ చేయబడింది.

ఇది ఇలా ఉండగా సోవియట్ యూనియన్‌కు వ్యతిరేకంగా చైనాలో సామూహిక ప్రదర్శనలు నిన్నటికి పదవ రోజుగా కొనసాగుతున్నవి. పెకింగ్ విమానాశ్రయం అధికారుల సమ్మె వల్ల రష్యా మిషనరీ పెకింగ్‌లో దిగడానికి వీలువక ఇర్కుట్స్క్ తిరిగి వెళ్లవలసి వచ్చింది.

నవచైనా వార్తా సంస్థ తన ప్రకటనలో "చైనా కమ్యూనిస్టు పార్టీ నైఋతి కార్యాలయం పాలిట్ బ్యూరో మాజీ సభ్యుడు, చైనా పార్లమెంటు స్థాయీ సంఘం ఉపాధ్యక్షుడు, ప్రస్తుతం పార్టీ ప్రథమ కార్యదర్శి అయిన లీలింగ్‌చువాన్ నాయకత్వంలో ఉన్నదని తెలిసింది.

షాంగ్హైలో పోటీ ప్రభుత్వం నిన్న మధ్యాహ్నం 2 గంటలకు లాంచనప్రాయంగావిర్పాటు అయినట్టు పెకింగ్‌లోని గోడ పత్రికలు వెల్లడిస్తున్నవని జపాన్ విలేకరులు తెలిపారు. యు.ఎన్.ఐ.

డి. ఎం. కె. పార్టీకి ఉత్తరాది నుంచి ధన సహాయం

కామరాజ్ ఆరోపణ

సేలం, ఫిబ్రవరి 6: డి. ఎం. కె. పార్టీకి ఉత్తరాదినుంచి ధన సహాయం లభిస్తున్నదని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నిన్న దక్షిణార్కాట్, సేలం జిల్లాలలో ఎన్నికల సభలలో హామీ ఇస్తూ ఆరోపించారు. అయితే ఈ ధనం ఎవరినుంచి లభిస్తున్నదీ ఆయన చెప్పలేదు.

డి. ఎం. కె. సు కామరాజ్ తీవ్రంగా విమర్శిస్తూ, యిదివరలో యీ పార్టీ ఉత్తర భారతదేశానికి, బ్రాహ్మణులకు వ్యతిరేకంగా వ్యవహరించేదనీ, కాని ఇప్పుడు ఉత్తరాదినుంచే యీ పార్టీకి డబ్బు లభ్యం అవుతున్నదనీ అన్నారు. ఈ పార్టీకి 'ఆధ్యాత్మిక నాయకుడు' రాజాజీ అనికూడా ఆయన చెప్పారు.

ఈ పార్టీ యిదివరలో ద్రవిడస్థాన్‌కోసం పోరాడిందనీ, కాని పరిస్థితులుమారు కావడంతో ఆ విధానాన్ని విడనాడిందనీ అన్నారు. తాము యిప్పుడు కోరే ద్రవిడ యూనియన్ భారత్ యూనియన్‌లో భాగంగా ఉంటుందని యీ పార్టీ ప్రచారం చేస్తోందన్నారు.

శ్రీ స. జీవయ 11 న కర్నూలుకు తరలింపు

హైదరాబాద్, ఫిబ్రవరి 6 : కేంద్ర పరిశ్రమలమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యను చికిత్సనిమిత్తం సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రినుంచి యీనెల 11 న కర్నూలుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తారు.

ఈనెల 15వ తేదీ కర్నూలు పార్లమెంటు నియోజకవర్గంలో పోలింగ్ సమయంలో శ్రీ సంజీవయ్య కర్నూలులో ఉండాలని అభిలషిస్తున్నారు.

4 వ తేదీన గుంటూరు విజయవాడ రోడ్డుమీద విజయవాడనుంచి వెడ్తున్న ఒక బస్సు ఒక లారీని ఆర్. టి. సి. బస్సును గుద్దుకున్న దృశ్యం.

దేశాన్ని పీడిస్తున్న వ్యాధి కాంగ్రెసు పాలన

శ్రీకాకుళం సభలో బాబూ జగజీవన్ విమర్శ

శ్రీకాకుళం, ఫిబ్రవరి 6 : కాంగ్రెసుపాలన రూపంలో దేశానికి వ్యాధి వచ్చిందనీ, ఆ వ్యాధిని నివారించుకొనటం అనివార్యమనీ భారతీయ జన సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీ బాబూ జగజీవన్ రామ్ ఇక్కడ ఒక పెద్ద బహిరంగ సభలో అన్నారు.

జిల్లా జనసంఘం కార్యదర్శి శ్రీ వై. వి. హనుమంతరావు సభకు అధ్యక్షత వహించి, శ్రీ బాబూజగజీవన్ సభికులకు పరిచయం చేశారు.

శ్రీ జగజీవన్ తమ ప్రసంగం కొనసాగిస్తూ ఇంకా ఇలా అన్నారు : ముప్పాతిక్కత్యం నిడ్రించిన అనంతరం కాంగ్రెసు పార్టీని రద్దు చేయవలసిందిగా గాంధీజీ, నెహ్రూకు, కాంగ్రెసు అధిష్ఠాన వర్గానికి సూచించారు. కాని నెహ్రూ అందుకు విరుద్ధంగా వ్యవహరించారు. సామ్యవాద వ్యవస్థ అని, పంచవర్ష ప్రణాళికలు అని నినాదాలు ఇచ్చి, రాజకీయాన్ని ఏర్పాటు చేస్తామని వాగ్దానం చేశారు. కాంగ్రెసు వ్యవస్థ దేశ విభజనకు అంగీకరించి నెహ్రూకు బలిపశువులుగా మారింది. భారత భూభాగాలను పాకిస్థాన్‌కు, చైనాకు కోల్పోయాము.

"ఇంత దు పంచవర్ష ప్రణాళికలు పూర్తి అయినప్పటికీ, బుర్రాల కోసం, ఆహారధాన్యాల కోసం, అమెరికా, తదితర దేశాల దయాధాక్షిణ్యాలపై ఆధారపడవలసిన దుస్థితి తప్పలేదు. గత మూడు ఎన్నికలలో కాంగ్రెసు పార్టీ ప్రజలకు చేసిన వాగ్దానాలు, కల్పించిన ఆశలు వమ్ము అయ్యాయి. కాంగ్రెసుకు ఇప్పుడుమునపటి తనం, ఆనన్యత దూరమయ్యాయి. రామరాజ్యానికి బదులు కామరాజును దేశానికి నెహ్రూ అప్పగించారు. ప్రజలు నూతనాధికార మోసపోయారు. కాంగ్రెసును గద్దెదించడానికి ఇప్పుడు అవకాశం వచ్చింది. వోటు అనే ఆయుధాన్ని ప్రజలు ఇందుకు వినియోగించుకోవాలి. కాంగ్రెసు వల్ల దేశానికి పట్టిన దుస్థితిని తొలగించాలంటే, భారతీయ జనసంఘానికి వోట్లు ఇవ్వాలి. భారతీయ జనసంఘం కార్మికుల పార్టీ, స్వావలంబనం, స్వయం పోషకత్వం దాని లక్ష్యం.

"హైదరాబాద్ నగరంలో జనసంఘానికి నాలుగు అసెంబ్లీ సీట్లు రావటం ఖాయం. రాష్ట్రంలో మరికొన్ని సీట్లు కూడా రాగలవని ఆశిస్తున్నాం.

"శ్రీకాకుళం నుంచి పోటీ చేస్తున్న జనసంఘం అభ్యర్థిగా డా. లంక కృష్ణారావును బలపరచవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఆయన నిజాయితీ గల కార్యకర్త.

"కాంగ్రెసు విలువ తగ్గిపోయింది. రూపాయి విలువ తగ్గిపోయింది. ఈ నాడు సంజీవరెడ్డి కాంగ్రెసు, నంజప్పయ్య కాంగ్రెసు, బ్రహ్మానందరెడ్డి కాంగ్రెసు, ఇతర రాష్ట్రాలలో జన కాంగ్రెసు, బంగాళా కాంగ్రెసు వంటివి ఏర్పడటాన్ని బట్టి కాంగ్రెసు ఆత్మవినాశనానికి ఎలా పాల్పడిందో తెలుస్తోంది."

శ్రీ వ్యాస్‌కు ఎన్నికల్లో పోటీ చేయడానికి ఆర్థికపరమైన సహాయం అందించడానికి సంబంధించి ఆ పార్టీ వర్గం నుంచి జనసంఘం అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. శ్రీకాకుళంలో జన సంఘం ఎన్నికల కార్యాలయం వద్ద డా. లంక కృష్ణారావు, శ్రీ హనుమంతరావు స్వాగతం చెప్పారు. (స్వ. వి)

అహమ్మదాబాద్, ఫిబ్రవరి 6 : గుజరాత్‌లో ఎన్నికల ఒప్పందం జరిగినప్పటికీ, స్వతంత్ర—జనసంఘం అభ్యర్థులు మూడు అసెంబ్లీ నియోజక వర్గాలలో పరస్పరం పోటీ చేసుకుంటున్నారు.

షాంగ్హైషాన్సీంప్రాంతాలలో ప్రభుత్వ వ్యతిరేకవర్గం ఎదురుదాడులు

తమకు సహకరించాలని ఎర్రసైన్యం నాయకులకు మావో సెటుంగ్ విజ్ఞప్తి

టోక్యో, ఫిబ్రవరి 6: మావో అనుయాయులు తాము ఇటీవల అధికారం హస్తగతం చేసుకొన్నట్లు చైనీస్ రాష్ట్ర లన్నింటిలోను మావో వ్యతిరేకవర్గాలు పెద్ద ఎత్తున ఎదురు దాడులు ప్రారంభించారు.

మావో వర్గం అధీనంలో వున్న పెకింగ్ రేడియో, పెకింగ్‌లోని ఇతర పత్రికలు కూడా ఈ వర్తలను ధృవపరుస్తున్నవి.

మావో వ్యతిరేకవర్గం వారు లూనార్ నూతన సంవత్సర సందర్భంగా పెద్దఎత్తున ఎదురుదాడులు ప్రారంభించవచ్చునని భావిస్తున్నట్టు కొద్దిరోజుల క్రితమే మావో వర్గం నాయకులు పెకింగ్ రేడియో ద్వారా ప్రకటించారు. దీనిని పురస్కరించుకొని మావో అనుయాయులు అప్రమత్తంగా వుండాలని ఫిబ్రవరి 9వ తేదీనుంచి 11వ తేదీవరకు నూతన సంవత్సరపు సెలవులను రద్దు చేసుకోవాలనీ మావో వర్గం వాయకులు కోరారు.

షాన్సీ, యునాన్, షాంఘై రాష్ట్రాలలో "ప్రతిపక్షాలు" ఎదురు దాడులు జరుపుతున్నట్లు పెకింగ్‌లోని గోడవార్తాపత్రికలు పేర్కొన్నట్టు పెకింగ్‌నుంచి ఇక్కడకు అందిన వార్తలు తెలుపుతున్నవి.

సోవియట్ యూనియన్‌కు సరిహద్దులో వున్న సింకియాంగ్ రాష్ట్రంలో మావో వ్యతిరేకవర్గాలు ఇంకా పోరాటం కొనసాగిస్తున్నట్లు మాస్కో రేడియో నేడు ప్రసారం చేసిందని జపాన్ పత్రికలు తెలిపినవి.

పెకింగ్‌కు సమీపంలో వున్న షాన్సీ రాష్ట్ర రాజధాని అయిన తైయువాన్‌లో పార్టీ సంఘంనుంచి మావో వర్గంవారిని మావో వర్గం వ్యతిరేకులు బయటకు పెట్టి వేసినట్లు తెలియవచ్చింది. షాన్సీ రాష్ట్రంలో అధికారాన్ని మళ్లీ చేజిక్కించుకునేందుకు పారీ నాయకులు, ప్రజలు తమ బలాన్ని పటిష్టం చేసుకొంటున్నారని పెకింగ్ రేడియో విన్న తెలిసింది.

పార్టీ అధ్యక్షుడు మావోసెటుంగ్ ప్రజలకు వ్యక్తిగతంగా విజ్ఞప్తి చేస్తూ, మావో వర్గం తరపున పోరాటం చేసుకోవలసిందిగా ఎర్రసైన్యం నాయకులకు విజ్ఞప్తి చేశారు. పరిస్థితి అత్యంత క్లిష్టంగా వున్నదని తన వర్గానికి, తనకు వ్యతిరేకవర్గానికి మధ్య పోరు తీవ్రమవుతున్నదని, ఎర్రసైన్యం పోరాటం చేస్తున్నట్టు తనకు, విజయం [illegible]

మావో తన విజ్ఞప్తిలో పేర్కొన్నట్టు పెకింగ్‌లోని గోడవార్తాపత్రికలద్వారా తెలుస్తున్నదని జపానీస్ పత్రికలు వెల్లడించినవి.

మావో వ్యతిరేకవర్గం ఆర్థిక అంశాలపై జరుగుతున్న దాడుల కారణంగా కార్మికులకు అధిక మొత్తాలు చెల్లించబడి, వారు విలాస వస్తువులు కొనుగోలు చేసి, తమ సమయాన్ని వృథాగాగడుపుతున్నారని, ముడిసరకు కొరత వల్ల ఫ్యాక్టరీలు మూతపడినవని రైల్వే ఉద్యోగులు "విప్లవ అనుభవాలకు" గురికావడంతో రైళ్లు నడిపేవారెవరూ లేరని పెకింగ్‌లోని గోడపత్రికలు తెలుపుతున్నవి.

షాంగ్హై విప్లవం ఇంకా విజయవంతం కాలేదని, అధికారం కోసం ఇంకా పోరాటం సాగుతున్నదని షాంగ్హై దినపత్రిక "బ్రష్ పీపుల్" పేర్కొన్నది. మావో వ్యతిరేక వర్గంవారు ఎదురుదాడులు జరుపుతున్నట్టు షాంగ్హై వార్తాపత్రిక తెలిపింది.

హూపె రాష్ట్రంలో కార్మికులు తమ పని మానివేసి ఉత్పత్తిని స్తంభింపచేశారని, పార్టీ కమిటీ ఇంకా మావో వ్యతిరేకవర్గాల చేతులలోనే వున్నదని పుహాన్ రేడియో నేడు తెలిపింది.

ఛైనాలో ప్రస్తుత గందరగోళం అయిదు గురు వ్యక్తులకు పరిమితమై ఉన్నదని వారు మావో సెటుంగ్, మదాం మావోసెటుంగ్, లిన్‌పియావో, జన్‌పోటూ, కెంగ్‌లని చైనా పరిశీలకుల వల్ల తెలియ వచ్చింది. ప్రధాని చౌ ఎన్ లై, ఇతర అధికారులు కూడా తమవర్గంలో లేరని వారు పేర్కొంటున్నారు.

చైనా కమ్యూనిస్టు పార్టీ కేంద్ర సంఘం ఇప్పుడు చైనా రాజకీయ జీవనానికి కేంద్రం కాదని, ఇప్పుడు పార్టీ కేంద్రం అంటే అర్థం మావో, లిన్‌పియావోలపై జరుపుతున్న దాడులవల్ల ఇది స్పష్టమవుతున్నది.

ఇది ఇలా ఉండగా మావోసెటుంగ్ శత్రువైన లీషావోచి, ఆయన భార్య వాంగ్‌హాంగ్ మిలను పూర్తుగా అవిశ్వసిస్తూ నిరోధక శక్తులుగా రెడ్‌గార్డులు విరుచుకుపడం జరిగిందని పెకింగ్‌లోని పోస్టర్లు తెలుపుతున్నట్లు జపాన్ నుంచి [illegible]

అంతరిక్షప్రయోగం: 10వతేదీన భారత మంత్రివర్గం పరిశీలన

తమ ప్రధాన సూచనలను చేర్చడంకు ఢిల్లీ అధికార వర్గాలలో అసంతృప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6

అంతరిక్షానికి సంబంధించిన పరిశోధనలు జరిపి ఫలితాన్ని భారత ప్రభుత్వం అత్యున్నత స్థాయిలో అంగీకరించిన తరువాతనే, దానిపై సంతకం చేస్తుంది. వచ్చే సోమవారంనాడు జరిగే మంత్రివర్గ సమావేశంలో యీ సంధి పత్రాన్ని పరిశీలించవచ్చునని తెలుస్తోంది.

ఈ సంధి పత్రాన్ని సమితి ఎనిమిది లోపాల క్రితం రూపొందించి, దానిపై సంతకాలు చేయవలసినదిగా ప్రపంచ దేశాలను కోరింది.

దీనిని మంత్రివర్గం ఆమోదించిన తర్వాత దీనిపై సంతకం చేయడానికి [illegible] నిర్ణయిస్తారు. ఈ పత్రంపై లండన్, వాషింగ్టన్, మాస్కోలలో ఒకేరోజు సంతకాలు జరగాలని నిర్ణయించినందున సంతకంచేయడానికిసిద్ధంగా ఉన్న తేదీని ఈ దేశాలలోని భారత రాయబారులకు తెలియజేస్తారు.

అయితే యీ పత్రాన్ని శీఘ్రంగా ఆమోదించాలని భారతదేశం ఆశపడ్డం లేదు. ఈ సంధి నిజంగా యుద్ధరహితగా కాని దీనిని రూపొందించే సమయంలో భారత దేశం చేసిన కొన్ని సవరణలను, ఈ పత్రంలో పొందుపరచకపోవడం వల్ల భారత అధికార వర్గాలలో కొంత అసంతృప్తి ఉంది.

ప్రత్యేకించి శాంతియుత ప్రయోజనాలకే వినియోగించే చంద్రుడు మున్నగు గ్రహాలలో అంతరిక్షాన్వేషణ చేర్చాలని భారత్ మొదలైన దేశాలు కోరాయి కాని సంధి నాల్గవ అధికరణలో నిర్దిష్టంగా రూపొందించిన సూత్రంలో అంతరిక్షాన్ని మినహాయించి, చంద్రుడు మున్నగు గ్రహాలకు మాత్రమే అన్వయిస్తాయని పేర్కొన్నారు.

సమితి న్యాయవ్యవహారాల ఉపసంఘ సమావేశంలో గత ఆగస్టు 4 వ తేదీన భారత ప్రతినిధి మాట్లాడుతూ, యీ మినహాయింపుల పట్ల భారత అసంతృప్తిని వ్యక్తం చేశారు.

అంతరిక్షంలోకి పదిలక్షల టన్నుల కలిగే వస్తువులకి, రేడియోలను, వ్యోమగాములను అదేపనిగా చేయడానికి సంబంధించకూడా యీ ఒప్పందంలో చేర్చాలని బాలదేశం సూచించింది. కాని దీనినికూడా యీ ఒప్పందంలో చేర్చలేదు.

మైత్రిగల ఒప్పందంపై భారతదేశం సంతకం చేసినప్పటికీ, గతంలో తాముచేసిన సూచనలను యీ ఒప్పందంలో చేర్చడానికి భారత్ ప్రయత్నించగలదని తెలుస్తోంది.

—o:o—

అమెరికా ఆర్థిక స్థితిపై వియత్నాం యుద్ధ ప్రభావం

సెనెటర్ సిమింగ్‌టన్ హెచ్చరిక

వాషింగ్టన్, ఫిబ్రవరి 6 : వియత్నాంలో యుద్ధం గనుక ముగింపుకాకపోతే అమెరికా దుష్కరమైన ఆర్థిక పరిస్థితుల్లో చిక్కుకుంటుందని డెమోక్రాట్ సెనెటర్ స్టీవర్ట్ సిమింగ్‌టన్ హెచ్చరించారు.

నాలుగు వారాలపాటు ఆగ్నేయాసియాలో పర్యటన చేసి వచ్చిన యీ సెనెటర్ "అమెరికా యుద్ధం ఖర్చుల కోసం దేశీయమైనా ఖర్చులను మానివేసి పొదుపు చేయడమైనా చేయాలి లేదా వియత్నాంలో యుద్ధమైనా త్వరితంగా ముగింపుకు రావాలి."

—o:o—

బందరులో మంచినీటి సరఫరా బంద్

విద్యుత్ సరఫరాలేని ఫలితం

(స్వకీయ విలేఖరి)

బందరు, ఫిబ్రవరి 6 : గతరాత్రి 11.30 గం. నుండి విద్యుత్ సరఫరా లేనందున నేటి ఉదయం 8.30 గం. నుండి మంచినీటి కుళాయిలు బంద్ అయ్యాయి.

విద్యుత్ కార్మికులు సమ్మె ప్రారంభించి నేటికి 9వ రోజు.

భారతలో ప్రజాస్వామ్యానికి మత శక్తులవల్ల ప్రమాదం

—గార్డియన్ పత్రిక వివరణ

లండన్, ఫిబ్రవరి 6 : భారతలో కాంగ్రెసువలె, పశ్చిమ యూరప్‌లోకూడా ఏ పార్టీ 20 సంవత్సరాలకాలం తన స్థానాన్ని కోల్పోకుండా అధికారంలో వుండలేక పోయిందని, భారతలో ప్రజాస్వామ్య విచ్ఛిత్తికి చిహ్నాలుగా గోచరిస్తున్నవి నిజానికి భారతీయ సమాజపు సంక్లిష్ట స్వరూపానికు ప్రజాస్వామ్యాన్ని అనువర్తింపజేసేందుకు కష్టంగా జరుగుతున్న ప్రయత్నాలు కావచ్చునని గార్డియన్ పత్రిక తన సంపాదకీయంలో భారత్‌లో పై ఎన్నికల వ్యాఖ్యానిస్తూ పేర్కొన్నది.

శాసనసభల్లో కొందరు సభ్యుల అనుచిత ప్రవర్తన, వర్గ, కుల విద్వేషాలు సెక్యులర్ రాష్ట్రాలను కలవరపరచేటట్టు రాజకీయ కక్షలు, ఆత్మాహుతి పెడిరింపులపై రిపబ్లిక్ దినోత్సవ [illegible] ప్రసారం [illegible] వివరించింది. (యు. ఎన్. ఐ.)

భారతలోని కోట్లాది ప్రజల్లో కొన్ని లక్షల మంది హిందువులు కాకు గనుక, మత తత్వ పునరావిర్భావం భారతీయ ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకరం కాగలదని శ్రీ నెహ్రూ దూరదృష్టితో చేసిన ఆలోచన సరైనదని, అన్ని పక్షాల నాయకులు మత దురహంకారులకు వ్యతిరేకంగా కృతనిశ్చయంతో చేయగల కృషి పై దేశాలలో ప్రజాస్వామిక వ్యవస్థ ఆధారపడి వున్నదని గార్డియన్ పేర్కొన్నది.

మతాతీత రాజ్యాంగ వ్యవస్థ పరిధిలోనే పార్లమెంటరీ సంస్థలను బలపరిచేందుకు భారతీయులు ఎలా ప్రయత్నిస్తున్నదనే విషయాన్ని ఆలోచిస్తున్నదని పేర్కొంటూ, అయితే ఇందుకు దారిద్ర్యం నుంచి వినోదరహం అనుసరించని, [illegible] తేలేదని [illegible] వివరించింది. (యు. ఎన్. ఐ.)

బొంబాయి రేవు పైలట్ల సమ్మె

బొంబాయి, ఫిబ్రవరి 6 : బొంబాయి రేవుకు చెందిన పైలట్ల నిరవధిక సమ్మె కారణంగా పోర్టులో వాకల కార్యక్రమాలకు నేడు పాక్షికంగా అవరోధం కలుగుతోంది. సమ్మె ప్రారంభమై నేటికి రెండవ రోజు. పరిస్థితి పరిష్కారమయ్యే అవకాశం కనిపించటం లేదు.

పెరుగుతున్న వేతనాలు, పని పరిస్థితులు కోరుతూ పైలట్లు సమ్మె చేస్తున్నారు.

బొంబాయి పోర్ట్‌ట్రస్ట్‌కు చెందిన డిప్యూటీ కన్సర్వేటర్ ప్రత్యేక విజ్ఞప్తిని పురస్కరించుకొని, సమ్మె చేస్తున్న పైలట్లు లంగరు వేసివున్న ఎం. ఎస్. ఎస్. విక్రాంత్ (యుద్ధ వాహక నౌక) ను నేడు అతిక్రమించి డాక్స్‌లోకి చేర్చారు.

స జీవరెడ్డి ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

కాబట్టి యీ ప్రమాదాన్ని గుర్తించి ప్రజలు కాంగ్రెసును గెలిపించాలి అని ప్రబోధించారు.

ప్రకాశంపంతులు నాయకత్వాన్ని ప్రస్తావించి, ఆయనచేసినసేవకన్నా మనం ఇంకా ఎంతోసేవ చేయవలసి ఉన్నదనీ ప్రజలకు చేసినదానికి ఆయన ఆత్మతృప్తి పొందాలి. అలాగే నేను చేసిన మంచిపనికన్నా ఇంకా ఇతరులు మంచి పనిచేస్తే నేను 'సెభాష్' అని అభినందిస్తాను, సంతోషిస్తాను అన్నారు.

ఉక్కు కర్మాగార ఉద్యమం విషయం ప్రస్తావించి కొంతమంది ప్రాణాలు పోయినందుకు విచారం వెలిబుచ్చారు. ఉక్కు కర్మాగారం మనకు తప్పక వస్తుంది. రాక ఎక్కడికి పోతుంది. కాని పోయిన ప్రాణాలు రావు కదా ! అన్నారు.

తన శిలావిగ్రహం విషయం ప్రస్తావించి "ఎవరు కావాలన్నారు శిలావిగ్రహం? చేసిన మంచి పనులు నిలుస్తాయికాని, శిలా విగ్రహాలు ఎందుకు, మంచి పనులే నిలవకపోతే శిలా విగ్రహాలు నిలుస్తాయా ? అన్నారు.

మహాత్మాగాంధి, నెహ్రూల అనంతరము దేశానికి రెండవశ్రేణి నాయకత్వం మాత్రమే ఉంది. అందువల్ల ప్రజలు కాంగ్రెసును బలపరిచే దేశాన్ని రక్షించుకోవాలి. కాంగ్రెసు లేకపోతే దేశంలో అరాచకమే. ప్రతిపక్షాలు కోరుతున్నది దేశంలో అరాచకమే అన్నారు.

దేశంలో ఉన్న ప్రతిపక్షాల విషయం ప్రస్తావించి కమ్యూనిస్టు పార్టీ చీలికలై పోయింది. ఇక మిగతా పార్టీలు ఏమున్నాయి. అందువల్ల ప్రతిపక్షాల పోటీకన్నా కాంగ్రెసువారి పోటీయే ఎక్కువయింది. దీనికి ఏమిచెయ్యాలో తెలియటం లేదు. నా దగ్గరకు వచ్చినవారందరికి చెబుతున్నా. నీలిచిన యియాజకవర్గానికల్లా పోతున్నా. ఇంతమంది పోటీచేస్తుంటే ఎవరు ఏ గ్రూపుకు చెందినవారో ఎలా తెలుసుకోగలం? అన్నారు.

ఇద్దరు మంత్రులమీద, ఒక శాసనసభ్యుడు చేసిన ఫిర్యాదును ప్రస్తావించి, మరో యియాజకవర్గంలో ఆయనే కాంగ్రెసుఅభ్యర్థికి వ్యతిరేకంగా ప్రచారంచేస్తూ ఇతరులుఅలాచేస్తున్నారని చెపితే అది ఏమిసబబు? క్రమశిక్షణచర్య ఎవరి మీదలేకపోటం అని ప్రశ్నించారు.

తాము సాధించిన ప్రాజెక్టుల విషయం ప్రస్తావించి చెక్కులో ఉండిపోయిన ప్రాజెక్టులను తాము ముఖ్యమంత్రిగా ఉండి సాధించామని, ఉక్కుకర్మాగారం మాత్రం లాక ఎలా పోతుందన్నారు.'

నేను దేశం మధ్యలో ఉండేవాడివే కాని, ఎక్కడకు పోయేవాడినికాను. ముందు కాంగ్రెసును గెలిపించండి. తరువాత కాబలంటే చూద్దాం అన్నారు.

(శ్రీ మల్లెల శ్రీరామమూర్తి వందనసమర్పణ చేశారు.

* * ఆకాశవాణి * *

[తెలుగులో వార్తలు : ఉ॥ 7; మ॥ 1 50 సా॥ 7

ఎన్నికల చిత్రం-7

మెదక్ జిల్లాలో వ్యక్తిద్వేషాలు ముఠా ప్రభావాల ప్రాబల్యం

మెదక్ జిల్లాలో పేరుకు పార్టీల ప్రాతిపదికమీద అనేకమంది అభ్యర్థులు పోటీ చేస్తున్నప్పటికీ, క్రియలోమాత్రం పోటీలు వ్యక్తుల పరంగానే అరుగుతున్నవి. ఈ కారణంగా మొత్తం 10 శాసన సభా నియోజక వర్గాలలో కాంగ్రెసు నమ్మకంగా వాలున్న స్థానాలకన్నా ఎక్కువ పంపాదించుకోలేని స్థితిలో పడింది. గత పార్టీలకు ఎన్నికలలో ఈ జిల్లాలో కాంగ్రెసు పార్టీ అయిదు స్థానాలను మాత్రమే గెల్చుకుంది. రాబోయే ఎన్నికలలో గడ్డు గా ఉండగలదేమోనన్నభయాందోళనను కాంగ్రెసుఅభిమానులు అనేకులు వ్యక్తం చేస్తున్నారు.

గత ఎన్నికలలో గజ్వేలు, సిద్దిపేట నియోజక వర్గాలలో తప్ప ఇండిపెండెంటు అభ్యర్థి ఎక్కడా ఎన్నిక కాలేదు. అప్పుడు కమ్యూనిస్టు పార్టీ మెదక్, నర్సాపూర్ నియోజక వర్గాలు నుపాదించుకోగా, స్వతంత్ర పార్టీ వారాయన్ కేడ్ నియోజక స్థానంలో విజయం సాధించింది. మిగిలిన అయిదు నియోజక వర్గాలను కాంగ్రెసు పార్టీ గెల్చుకుంది. అయితే ఈ ఎన్నికలలో కాంగ్రెసులోని అంతర్గత వివాదాలవల్ల కమ్యూనిస్టు పార్టీలో చీలికలు రావడంవల్ల కొన్ని నియోజక వర్గాలలో కాంగ్రెసు పార్టీలోని ఏదో ఒక ముఠా వారు బలపర్చే ఇండిపెండెంటు అభ్యర్థులు గెలుపొందే అవకాశం కన్పిస్తోంది. చాలమంది మాజీ కాంగ్రెసువాదులు లేదా కాంగ్రెసు అభిమానులు కావడం అనేది కూడ కాంగ్రెసులో వర్గ, ముఠా తత్వాలకు ప్రత్యక్ష నిదర్శనంగా వుంది. ప్రతిచోట్లలోనూ లేదా పలుకులబడి కలిగిన ఇండిపెండెంటు అభ్యర్థులు, తమ 'నీడల'లోనే తమకు కాంగ్రెసు వాదులు, పోటీ చేయవలసిన పరిస్థితులలో పడ్డారు. కాంగ్రెసు ఒక పార్టీ, ఒక పార్టీ కార్యకర్తలు సమిష్టిగా విజయం అనే దోరణి ఇక్కడ కాంగ్రెసు పార్టీలో మచ్చుకైనా కానరాదు. జిల్లా కాంగ్రెసులో అభ్యర్థుల నిజవుల్లో వున్న నాయకులు మొదలు సామాన్య కార్యకర్తలవరకు ఒక నియోజక వర్గంలో కాంగ్రెస్ ప్రచారం, రెండవ నియోజక వర్గంలో అధికార కాంగ్రెసు పార్టీ అభ్యర్థి ప్రతికూల ప్రచారం చేస్తూ, రెండు వాలు వంతుగా వ్యవహరిస్తున్నారు. కొన్ని నియోజక వర్గాలలో కాంగ్రెసువాదులు బహిరంగంగా కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులను బలపరుస్తున్నారు. మరి కొన్ని నియోజక వర్గాలలో రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఒకే ముఠాకు చెందిన కాంగ్రెసువాదులు కూడ ముఠా అభ్యర్థులకు వ్యతిరేకంగా పని చేస్తున్నారు.

ఇందుకు అప్పటి స్థానిక వివాదాలు కొంత వరకు కారణం ఇలాంటి క్లిష్ట, కలుషిత వాతావరణంలో ఎన్నికల ఫలితాలను గురించి వూహించడం కష్టంగానే వుంటుంది. ఈ జిల్లాలో రాజకీయ పార్టీల కార్యక్రమాలు, సిద్ధాంతాల గూర్చి ఏ పార్టీ కూడ అంతగా ప్రచారం చేయడంలేదు. ప్రజలు కూడ ఆయా వ్యక్తుల వంచి చెడ్డల గురించి తప్ప పార్టీల గురించి ఆలోచించడంలేదు. ప్రజలలో రాజకీయ చైతన్యాన్ని కలుగచేయడంలో రాజకీయ పార్టీలు పూర్తిగా విఫలమయినవవడానికి ఈ జిల్లా ఒక విదర్శనం. కమ్యూనిస్టులు ఒకరిపై ఒకరు బాహాటంగా విమర్శ విమర్శించుకుంటున్నా ఇందుకు వారు వుపయోగించే భాషలో సభ్యతను విస్మరించడంవల్ల పార్టీలోని చీలికల స్వరూప స్వభావాలు సామాన్య ప్రజలు అవగతం చేసుకోలేకుండా వున్నారు. అతివాద కమ్యూనిస్టులు మితవాదులను కాంగ్రెసు పార్టీ తొత్తులుగా చిత్రిస్తే, మితవాద కమ్యూనిస్టులు అతివాదులను చైనా ఏజెంట్లు అని విమర్శిస్తున్నారు. ఇరు పార్టీల ఈ దూషణ భూషణలలో ఎంతవరకు సత్యం వుందో నిర్ణయించలేని స్థితిలో వోటరు వున్నారు.

ఇక జిల్లాలో పోటీ స్వరూపం చూస్తే రెండు పార్లమెంటు నియోజక వర్గాలకు 12 మంది అభ్యర్థులు, 10 శాసనసభ నియోజక వర్గాలకు 38 మంది అభ్యర్థులు పోటీపడుతున్నారు. ఈ అభ్యర్థులలో ఇండిపెండెంట్లు పార్లమెంటుకు అయిదుగురు (5) శాసన సభకు 14 మంది వుండటం గమనార్హం. కాంగ్రెసు పార్టీ రెండు పార్లమెంటు నియోజక వర్గాలకు, 10 శాసన సభ నియోజక వర్గాలకు అధికార అభ్యర్థులను నిలబెట్టింది.

మితవాద కమ్యూనిస్టు పార్టీ సిద్దిపేట పార్లమెంటు స్థానానికి, మెదక్, నర్సాపూర్, సిద్దిపేట, జహీరాబాదు, నంగారెడ్డి, దౌమ్మాట్ శాసన సభ నియోజక వర్గాలకు తన అభ్యర్థులను నిలబెట్టింది. సిద్దిపేట పార్లమెంటు నియోజక వర్గానికి, మెదక్, నర్సాపూర్, సిద్దిపేట శాసన సభ స్థానాలకు అతివాద కమ్యూనిస్టు పార్టీ కూడ తన అభ్యర్థులను రంగంలోకి దించింది. స్వతంత్ర పార్టీ మెదక్ పార్లమెంటు స్థానానికి, దౌమ్మాట్, నర్సాపూర్ శాసనసభ స్థానాలకు అభ్యర్థులను నిలబెట్టింది. జనసంఘం సిద్దిపేట, దౌమ్మాట్ నియోజక వర్గాల నుండి శాసనసభకు పోటీ చేస్తున్నది. రిపబ్లికన్ పార్టీ ఒకే ఒక శాసన సభ నియోజకవర్గంలో (అందోల్) తన అభ్యర్థిని నిలబెట్టింది.

జిల్లా మొత్తంమీద [illegible] ముఖాముఖి పోటీ, (కాంగ్రెసు, స్వతంత్ర) అభ్యర్థుల మధ్య జరుగుతున్నది. ఈ స్థానాల వారాయన్ కేడ్, రామాయంపేట, నర్సాపూర్, పంగారెడ్డి, జహీరాబాదు—మూడు స్థానాలకు ముక్కోణపు పోటీ జరుగుతున్నది. ఈ నియోజక వర్గాలలో పోటీ, కాంగ్రెసు, ఇండిపెండెంట్లు, మితవాద కమ్యూనిస్టుల మధ్య. మిగతా స్థానాలకు వలుగురినుండి ఏడుగురు వరకు అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. కాంగ్రెసు అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వారిలో ముఖ్యులు, శ్రీ వి. బి. రాజ, పి. రామచంద్రారెడ్డి, ఎం. జగారెడ్డి మితవాద కమ్యూనిస్టు అభ్యర్థులలో పార్టీ ప్రముఖ నాయకుడైన ఎ. గురువారెడ్డి కూడ వున్నారు.

జిల్లా మొత్తం మీద అందరి దృష్టిని ఆకర్షిస్తున్న నియోజక వర్గాలు సిద్దిపేట, నంగారెడ్డి. సిద్దిపేటనుండి ప్రదేశ్ కాంగ్రెసు ఉపాధ్యక్షుడు, అధికార వర్గంలోని ప్రముఖుడు అయిన శ్రీ వి. బి. రాజను వోడ

[ఆంధ్రప త్రికప్రత్యేకప్రతినిధి]

గొట్టడానికి ప్రత్యర్థివర్గంవారు అన్ని విధాల ప్రయత్నిస్తున్నట్లు నంగారెడ్డినుండి ప్రముఖ నభ్యులు, అనుమతి వర్గానికి చెందిన వాడయిన శ్రీ పి. రామచంద్రారెడ్డిని నిలబెట్టడానికి అధికార వర్గంవారు కృత నిశ్చయులై వున్నట్లు ఆరోపణలు వున్నాయి. ఒకర్నొకరు వోడించుకోటానికి ఇరువర్గాలవారు ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ, అతి కష్టంమీద ఈ రెండు స్థానాలను కాంగ్రెసు పార్టీ గెల్చుకునే అవకాశాలు కన్పిస్తున్నవి.

సిద్దిపేట అసెంబ్లీ స్థానానికి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ వి. బి. రాజతో, మితవాద కమ్యూనిస్టు శ్రీ ఎ. గురువారెడ్డి, అతివాద కమ్యూనిస్టు శ్రీ తల్లపల్లి నరసింహారెడ్డి, జనసంఘానికి మాణిక్యరెడ్డి పోటీ చేస్తున్నారు. అందరు పోటీ శ్రీ రాజ, గురువారెడ్డిల మధ్య వుంటుంది. 1952 లో ఈ నియోజక వర్గంనుండే కాంగ్రెసును వోడించి శ్రీ గురువారెడ్డి శాసన సభకు ఎన్నికయినారు. 1957 లో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ పి. వి. రాజేశ్వర్‌రావు ఈ గురువారెడ్డిపై గెలుపొందారు. గత ఎన్నికలలో అదే కాంగ్రెసు అభ్యర్థిని ఒక ఇండిపెండెంటు కొద్ది వోట్ల తేడాతో వోడించడం జరిగింది. ఈ సారి గురువారెడ్డికి కాంగ్రెసు అనుమతి వర్గ సహకారం లభిస్తుందని వినికిడి. అయినప్పటికీ అతివాద కమ్యూనిస్టులకూడ పోటీ చేస్తున్నందున అధికార కాంగ్రెసు అభ్యర్థికి కొంతలాభం చేకూరవచ్చు. సిద్దిపేట పట్టణంలో తప్ప జనసంఘం పలుకుబడి ఎక్కడ కనిపించడంలేదు. నియోజకవర్గంలో ఎన్నికల ప్రచార సంరంభం కూడ ప్రస్తుతం అంతగా కన్పించడంలేదు. ఫలితం చాలవుట్టుకు చివరి రోజుల్లో గాలి ఎటు వీస్తుందన్న దానిపై ఆధారపడి వుంటుంది.

అయిదుగురు అభ్యర్థులు పోటీ చేస్తున్న దౌమ్మాట్ నియోజక వర్గంలో కాంగ్రెసు గెలుపు చాల అనుమానం అనుకుంటున్నారు. స్థానికంగా పరపతి, పలుకుబడి గలిగి, ఇండిపెండెంటుగా పోటీ చేస్తున్న తిరుగుబాటు కాంగ్రెసు వాది శ్రీ మ్యాదం భీంరెడ్డి గెలిచే సూచనలు కన్పిస్తున్నవి. ప్రస్తుత కాంగ్రెసు అభ్యర్థి గత ఎన్నికలలో ఈ నియోజక వర్గంనుండే శాసన సభకు ఎన్నికైనారు.

గజ్వేలు నియోజక వర్గంనుండి పోటీ చేస్తున్న కాంగ్రెసు అభ్యర్థి శ్రీ సైదయ్య గత ఎన్నికలలో ఈ నియోజక వర్గంనుండే ఇండిపెండెంటుగా శాసనసభకు ఎన్నిక అయ్యాడు. ఆయనతో తిరుగుబాటు కాంగ్రెస్ వాది శ్రీ జి. పాపన్. క్రిష్ణమూర్తి మరొక ఇండిపెండెంటు పోటీ చేస్తున్నారు. కాంగ్రెసు, తిరుగుబాటు కాంగ్రెసు అభ్యర్థుల మధ్య పోటీ తీవ్రంగా వుంది. నర్సాపూర్ లాసెంబ్లీ స్థానానికి అయిదుగురు పోటీ చేస్తున్నప్పటికీ అసలు పోటీ కాంగ్రెసు, మితవాద కమ్యూనిస్టు అభ్యర్థుల మధ్యనే వుంటుందంటున్నారు. గత ఎన్నికలలో మితవాద కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ విఠల్‌రెడ్డి ఈ స్థానానికి ఎన్నికఅయ్యారు ఇప్పుడు కాంగ్రెసు అభ్యర్థి శ్రీ జగన్నాథరావు అనుమతి వర్గానికి చెందినవారు. అయినప్పటికీ స్థానిక వివాదం పురస్కరించుకొని అనుమతివర్గ స్థానిక ప్రముఖులే కాంగ్రెసుకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు అభ్యర్థికి తోడ్పడు యిస్తున్నారన్న ఆరోపణ వుంది. ఈ పరిస్థితులలో కాంగ్రెసు ఎంతవరకు విజయం సాధించగలదో చెప్పడం కష్టం.

నంగారెడ్డి నియోజక వర్గంలో ఎన్నికల సంరంభం కురుక్షేత్ర సంగ్రామాన్ని జ్ఞప్తికి తెస్తుంది. పోటీ ముఖ్యంగాకాంగ్రెసు ఇండిపెండెంటు అభ్యర్థుల మధ్య. కాంగ్రెసు వాదులు కొందరు బహిరంగంగా ఇండిపెండెంటు అభ్యర్థి పక్షాన ప్రచారం చేస్తున్నారు. అభ్యర్థులు ఇరువురూ పెద్ద ఎత్తున డబ్బు ఖర్చు పెడుతున్నారు. ఈ పరిస్థితులలో పోటీ అతి తీవ్రంగా వుంటుందని అందరూ చెప్తున్నారు. అతి కష్టంమీద కాంగ్రెసు అభ్యర్థి వెగ్గవచ్చు.

అందోల్‌లో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ రాజ నరసింహ గెలుపొందే అవకాశాలు ఎక్కువగా వున్నవి. ఇప్పుడు కాంగ్రెసులో ఇద్దరు స్వతంత్రులు ఒక రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి పోటీ చేస్తున్నారు. గత ఎన్నికలలో కాంగ్రెసు పార్టీయే ఈ స్థానాన్ని గెలుచుకుంది. 1957లో మాత్రం ఈ స్థానానికి రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి ఎన్నిక అయ్యాడు.

మెదక్ జిల్లా పరిషత్తు మాజీ అధ్యక్షుడు శ్రీ చాగ్లారెడ్డి పోటీ చేస్తున్న జహీరాబాదు నియోజకవర్గంలో ఇండిపెండెంటు అభ్యర్థినుండి కాంగ్రెసు తీవ్ర పోటీని ఎదుర్కొంటున్నది. ఇండిపెండెంటుకు కాంగ్రెసు అనుమతి వర్గ మద్దత్తు లభిస్తున్నట్లు వాదువుంది. పోటీ తీవ్రంగా వున్నప్పటికీ చివరకు వెగ్గేది కాంగ్రెసు అనుకుంటున్నారు. నారాయన్ జేడ్ అసెంబ్లీ నియోజక వర్గంలో కాంగ్రెసు ఇండిపెండెంట్ల మధ్య ముఖాముఖి పోటీ జరుగుతోంది. గత ఎన్నికలలో స్వతంత్ర పార్టీ అభ్యర్థిగా ఎన్నికలయిన శ్రీ రామచందర్‌రావు జేకేపండే యిప్పుడు పోటీ చేయడంలేదు. కాంగ్రెసు విజయావకాశాలు అధికం.

మెదక్ నియోజక వర్గంలో ఏడుగురు అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. కాంగ్రెసు తిరుగుబాటు కాంగ్రెసు, ఉభయ కమ్యూనిస్టు పార్టీలు ఈ స్థానానికి పోటీ చేస్తున్నవి. తిరుగుబాటు కాంగ్రెసు వాదికి కాంగ్రెసు అనుమతి వర్గీయులు అరవయికలు లేకుండా బహిరంగంగానే సహాయపడ్డారు. అయినప్పటికీ అనేక అభ్యర్థులు పోటీ చేస్తున్నందున 'ఏకాదశినాడు శివరాత్రి' వలె కాంగ్రెసు అభ్యర్థి గెలుపొందినా ఆశ్చర్య పడనక్కరలేదు. ముఖాముఖి పోటీ గల రామాయంపేట నియోజక వర్గంలో కాంగ్రెసు తప్పకుండా వెగ్గగలదన్న విశ్వాసాన్ని అనేక మంది వ్యక్తపరుస్తున్నారు. గత ఎన్నికలలో ఈ నియోజకవర్గంనుండి ప్రస్తుత కాంగ్రెసు అభ్యర్థి శ్రీమతి రెడ్డి రత్నమ్మ విజయం పొందారు.

మొత్తంమీద జిల్లాలో పరిస్థితిని పర్యాలోకనచేస్తే ఒక సంగతి స్పష్టపడుతుంది. కాంగ్రెసువాదులు ముఠా ప్రభావాకులేనుగాకుండా, వ్యక్తిగత ద్వేషాలను విడనాడి సమిష్టిగా పని చేస్తే ఈ జిల్లా కాంగ్రెసుకు కంచుకోటగా మారేది. కాని కాంగ్రెసు వాదులలో హృదయ పరివర్తన కలుగడం చేయన్న పరిస్థితులలో అసాధ్యం.

'ఉక్కు ఫ్యాక్టరీ విషయంలో జరిగినకుట్ర బయటపెట్టిస్తాను'

విజయనగరం ఓటర్లకు తెన్నేటి హామీ

విజయనగరం, ఫిబ్రవరి 5 : "నన్ను లోక్ సభకు ఎన్నుకుంటే విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ విషయంలో జరిగిన కుట్ర బైటకు లాగుతాను" అని ఇక్కడ ఇటీవల జరిగిన ఒక పెద్ద బహిరంగ సభలో ప్రసంగిస్తూ ప్రజాపార్టీ వాయకులు శ్రీ విశ్వనాథం అన్నారు.

శ్రీ విశ్వనాథం ఇంకా ఇలా అన్నారు: "ఈ ఎన్నికలలో పాల్గొన కూడదని మొదట్లో అనుకున్నాను. కాని ఇటీవల విశాఖ ఉక్కు కర్మాగారం విషయంపై జరిగిన ప్రజా ఉద్యమం, ఈ ఉద్యమంలో ఆంధ్రులకు జరిగిన అపమానం, అన్యాయం పురస్కరించుకొని కొంత కొందరు పెద్దలు నన్ను ఎన్నికలలో పాల్గొనమని బలవంతం చేయుట వలన ఈ ఎన్నికలలో పోటీ చేస్తున్నాను. ఆంధ్రులకు ఉక్కు ఫ్యాక్టరీ విషయంలో జరిగిన అన్యాయం, అవమానాలకు తెరవెనుక జరిగిన భాగవతం బైట పడవలసి ఉంటనే అభిలాష, ఉత్సాహం నాలో కూడా కలిగి, ఈ ఎన్నికలలో పాల్గొంటున్నాను"

"దేశ ప్రజలు కలలు కంటున్న నవ భారతాన్ని నేటి కాంగ్రెసు నిర్మించలేదని, కనుక కాంగ్రెసును వెంటనే రద్దుచేయాలని" ఏనాడో మహాత్మాగాంధి అన్నారు. పదవులలోకి వచ్చిన కాంగ్రెసు వారిలో మానవ పతనం పనుస్తున్నదని, అవినీతికి కాంగ్రెసు వారు గురి అవుతున్నారని, ఆ నాడు దేశభక్తుడైన వెంకటప్పయ్య గాంధికి వ్రాశారు. ఆ ఉత్తరం వారి "హరిజన్" లో కూడా ప్రచురింపబడింది. ఆ నాడు కాంగ్రెసులో ప్రారంభం అయిన అవినీతి నేటి వరకూ పెగుతోంది. ఈమధ్యన పరిణామాల్లో కాంగ్రెసులో చూడలేక, కృపలనీ ప్రవాహం వంటి అనేక మంది వాయకులు కాంగ్రెసు వుంచి బైటకు వచ్చారు. భారత స్వరాజ్య భవనాన్ని నిర్మించిన నాటి కాంగ్రెసువాదులు నేడు భవనం వున్నాది కాని వర్గపడి ఉండిపోయారు. భవనంలో వున్న వారంతా నేడు కొత్తవారే."

ఇటీవల ఉక్కు ఫ్యాక్టరీ ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన ఇద్దరు విజయనగరం వాసుల కుటుంబాల సహాయార్థం వసూలు చేసిన కొంత నిధిని సభలో వారి కుటుంబాలకు శ్రీ విశ్వనాథం గారు అందజేశారు.

హానికరమైన ఆయుధాలు

చైనా రష్యాల సహాయం తగ్గే సూచన

వాషింగ్టన్, ఫిబ్రవరి 5 : ఉత్తర వియత్నాంకు రష్యా చైనాలు భారీఎత్తున పంపించుతూవుండే ఆయుధాల మొత్తాలు రానురాను తగ్గిపోతున్నాయని తెలుస్తోంది.

1966 సం.లో రష్యా హనోయికి పంపించిన ఆయుధాల విలువ 175 మిలియన్ నుంచి 200 మిలియన్ డాలర్ల దాకా ఉంటుందని వాషింగ్టన్‌కు తెలియ వచ్చింది.

అంతకు క్రితం సంవత్సరం రష్యా 225 మిలియన్ డాలర్ల మేరకు ఆయుధాలను సరఫరా చేసి ఉన్నది.

ఈ ఏడాది చైనా పెద్ద రకం ఆయుధాలను పంపడంలోనుంటే తప్ప మిగతా రాకెట్‌లు ముప్పగు వాటిని పాటు కావడం, పాడైపోవడం సంభవిస్తే మార్పులు చేసే మేరకు మాత్రమే ఉండగలదని వాషింగ్టన్ పరిశీలకుల భావన.

హనోయ్‌లో 20 కొత్తరకం 'మిగ్—21'లు ఉన్నాయని అమెరికా రక్షణమంత్రి శ్రీ రాబర్ట్ మెక్‌నమారా అంచనా. మరో 100 దాకా మిగ్‌లు వస్తాయన్నమాటను ఆయన నమ్మటంలేదు.

సోవియట్ యూనియన్ హనోయ్‌కి 20 నుంచి 25 దాకా 'సెం బటాలియన్స్'ను ఆశేసి "లాంచర్"లను, అదనంగా సరఫరా చేసిందని భావింపబడుతున్నది.

చైనా '65 లో 35 మిలియన్ డాలర్ల మేరకు' 66లో 60 మిలియన్ డాలర్ల దాకా ఆయుధాలను హనోయ్‌కి అందించింది. ఇంత వరకు చైనా అంతర్యుద్ధం మూలంగా హనోయ్‌కి పెకింగ్ అందే సహాయం ఇంత వరకు తగ్గలేదు కాని తగ్గిపోయే అవకాశాలున్నాయని యిక్కడ భావింపబడుతున్నది.

సంచార ఆస్పత్రికి ప్రారంభోత్సవం

అమలాపురం, ఫిబ్రవరి 5 : ఇక్కడకు 20 మైళ్ళ దూరంలో ఉన్న పల్లంకుర్రు గ్రామంవద్దనున్న చేపానంలటికి ఆదర్శ గ్రామమని చెప్పదగు ఉత్సవం జరిగింది. సహకార మత్స్య పారిశ్రామిక మంత్రి శ్రీ తోటరామస్వామి సంచార ఆస్పత్రికి ప్రారంభోత్సవం జరిపారు. దీనివల్ల 20 పెద్దపల్లెలకు ప్రయోజనం కలుగుతుంది. కేంద్ర ప్రభుత్వ ఉప మంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ రామస్వామి ప్రసంగిస్తూ, రాష్ట్రంలో మత్స్య పారిశ్రామాభివృద్ధికై చేస్తున్నభారీ ఇటీవల సంవత్సరంలో ఎంతగా అభివృద్ధి చెందిందీ వివరించారు. శ్రీ బి. ఎస్. మూర్తి పలమనేరు, సహకారాలతో ఇక్కడ మత్స్య పారిశ్రామికుల ప్రయోజనం కోసం బృహత్పథకం ఒకటి అమలు అవుతున్నదని చెప్పారు. ఇప్పుడు ఏర్పాటు అయిన సంచార ఆస్పత్రి మత్స్య పారిశ్రామికుల సమస్యలను తీర్చగలదన్నారు. మోటారు లాంచిలో ఏర్పాటు అయిన ఈ సంచార ఆస్పత్రితో డాక్టరు, కాంపౌండరు, నర్సు ఉంటారనీ, వీరు గ్రామాలకువెళ్ళి చికిత్స చేస్తారనీ, అర్జంటు కేసులను సమీపంలోని ఆస్పత్రికి పంపుతారనీ వివరించారు. శాసన సభ్యుడు శ్రీ పి. వెంకటరావు మాట్లాడుతూ, రాష్ట్రంలోని మత్స్య పారిశ్రామికులచరిత్రలో ఇది ఒక నూతనాధ్యాయాన్ని సూచిస్తున్నదని చెప్పారు. శ్రీ బి. ఎస్. మూర్తి తమ ప్రసంగంలో సాంఘిక వ్యాయామ సమకూర్చాలని రాష్ట్రంగంలోగల అంశాన్ని ప్రస్తావించి, అదిలేకనే సమాజంలో పెక్కు వర్గాల వారు వెనుకబడి పోయారన్నారు. పేదలకు, వెనుక బడిన వర్గాల వారికి, సాంఘిక వ్యాయం కలిగించేందుకే ఈబృహత్ పథకాల సంచార ఆస్పత్రి ఏర్పాటు అయ్యాయన్నారు.

కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు ఈ సందర్భంలో చేసిన సహాయానికి శ్రీయుతులు జి. వి. సుబ్బారావు, ఎ. ఎస్. ఆర్. వర్మ కృతజ్ఞతలెత్తారు. మత్స్య పారిశ్రామికుల అభ్యున్నతిని స్వర్గీయ జె. వి. రెడ్డినాయుడు, పుల్లిపూడి పల్లంరాజా చేసిన సేవలను ప్రస్తుతించారు. కోనసీమలో మత్స్య పారిశ్రామికులకు, వ్యవసాయ కూలీ సహకార సంస్థలకు సంబంధించిన ఈ పథకాలకు రు 1కోటికి పైగా సహాయం చేయుంచి సందుకు శ్రీయుతులు బి.ఎస్.మూర్తి, బ్రహ్మానందరెడ్డి, రామస్వామి గారలను కూడా కొనియాడారు. మత్స్య పారిశ్రామికుల పడవలకు లైసెన్సులు రద్దు చెయ్యాలని శ్రీవర్మ కోరారు. శ్రీ రామస్వామి ఈ అభ్యర్థనను పరిశీలించ గలమన్నారు. శ్రీ ఎం. ఎస్. నాయకర్ సందర్భ సమర్పణ చేశారు.

అంతకు ముందు శ్రీ బి. ఎస్. మూర్తి కుర్రి భాస్కరరావులనే చిత్త విద్యార్థి ఇటీవల ఎస్.ఎస్.ఎల్.సి. పరీక్షలో హెచ్చు మార్కులు వచ్చినందుకు సెంట్రల్ సాస్పైటీ తరపున రు 116లు రొక్కం బహుమతి యిచ్చారు.

శ్రీయుతులు సిద్ధిఖి (సెంట్రల్ సాస్పైటీ మేనేజింగ్ డైరెక్టర్), పి. సత్యనారాయణరావు (సెంట్రల్ బ్యాంక్ అధ్యక్షుడు,) వి. రామాంజనేయరావు (కోఆపరేటివ్ డిప్యూటీ రిజిస్ట్రారు. జగ్గరాజు, జి. నరసింహ మూర్తి, పి. రామచంద్రరావు ప్రభృతులు సభకు హాజరయ్యారు) సంచార ఆసుపత్రి డాక్టరు శ్రీ పి. మాధవనారాయణమూర్తి నిపుణులకు పరిచయం చేయటం జరిగింది.

కమ్యూనిస్టులను ప్రజలు ఓడించాలి

ప్రజాస్వామ్యంలో వారికి నమ్మకం లేదని రైల్వేమంత్రి పాటిల్ విమర్శ

బొంబాయి, ఫిబ్రవరి 6 : ప్రజాస్వామ్యంలో నమ్మకంలేని కమ్యూనిస్టులకు ఓట్లు వెయ్యరాదనీ, రానున్న సార్వత్రిక ఎన్నికలలో కమ్యూనిస్టులను ఓడించాలనీ, రైల్వే మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నిన్న యిక్కడి అన్నారు.

కార్మిక ప్రాంతమైన కామ్‌గార్ మైదాన్ కల్లో మహారాష్ట్రలో కాంగ్రెస్ సంలో విశేషంగా ప్రజలు హాజరైన బహిరంగ సభలో ప్రసంగిస్తూ, గత 20 సం వత్సరాల కాలంలో రైతులకు, కార్మికులకు కాంగ్రెసు చేసిన మేలు ఏ చేతనూ చేయజాలనిదని ఆయన చెప్పారు. భారత దేశం ఎదుర్కొంటున్న సమస్యలు సంపన్న దేశాలకు కూడా ఎదురైనవనీ, ఈ సమస్యలను పరిష్కరించటానికి కొంత వ్యవధి కావలుస్తుందనీ ఆయన అన్నారు.

కార్మిక ప్రాంతంలో శి. పి. పి. పి. బహిరంగ సభ ఏర్పాటు చేయటం యిదే మొదటి సారి.

భారత రష్యాతో స్నేహంగా ఉన్నప్పటికీ, రష్యన్ పద్ధతిని అనుసరించాలని కోరటం లేదని, రష్యా కూడా అలా కోరటం లేదని శ్రీ పాటిల్ అన్నారు. అయితే భారతీయ కమ్యూనిస్టులు యిక్కడ రష్యన్ పద్ధతి ఏర్పడాలని కోరుతున్నారని ఆయన చెప్పారు.

దూషణాయుతమైన భాషను ఉపయోగించడంవల్ల ప్రజాస్వామ్యం బలపడదని శ్రీ పాటిల్ ప్రతిపక్షాలకు హితవు చెప్పారు. ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగల ప్రతిపక్షం దేశంలో లేదన్నారు.

రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ పి. కె. సావంత్ మాట్లాడుతూ, రానున్న ఎన్నికలకు తగ్గినదేమీ కాదు. కాని తగ్గిపోయే అవకాశాలున్నాయని యిక్కడ భావింపబడుతున్నది.

'రాజ బంధువు' నన్ను ఘరానాదొంగ పట్టివేత

ఉడుపి, ఫిబ్రవరి 5: 1966 జనవరి, జూన్ నెలలమధ్య అనేకానేక దగా కోరు పనులు చేసి కొన్ని వేల రూపాయలు మేరకు అనేకులను ఆనేక రకాల మోసగించి ఒక్కడ కుట్టున్నని చెప్పి మధ్య పెట్టిన ఎమ్. ఏ. విద్యార్థి అనే 35 సం.ల ఘరానా దొంగను ఉడుపిలో పోలీసులు ఎట్టకేలకు సమర్థవంతమైన అన్వేషణ ఆరంభం పట్టుకున్నారు. సరిగ్గా కలకత్తాలో పోలీసులకు చిక్కాడు.

మాజీ ఆహారమంత్రి అయిన శ్రీ కే. విద్యామీ బంధువునని యీ వ్యక్తి ఒక ఉపాధ్యాయిని జూలో అనేకులను ఉడుపిలో 50 వేల రూపాయల మేరకు మోసం చేశాడని పోలీసుల కథనం.

తన భార్య నేపాల్‌రాజ బంధువు నమ్మించి గలిగిన యీ వ్యక్తి విలాసాలకు కారుణ్యం చేయుటకు పెద్దలని కొందరిని మోసం చేశాడు. కలకత్తాలో అల్లరిని పోలీసులు పట్టుకున్నారు.

సి. ఎస్. ఆర్. న్యాయం

అస్సాం ప్రధాన న్యాయమూర్తిగా నియామకం

కటక్, ఫిబ్రవరి 6 : శ్రీ సి. ఎస్. ఆర్. బాయుడు అస్సాం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులైనారు. ఫిబ్రవరి 7వ తేదీ ఆలయ పదవీ స్వీకారం చేస్తున్నారు.

శ్రీ నిజలింగప్ప మైసూరులో ఆయన నియామకం జరిగింది. శ్రీనాయుడు 1962 సెప్టెంబర్ నుంచి అస్సాం హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్నారు. అంతకు ముందు ఆయన ఆంధ్ర హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేశారు. (యు. ఎస్. ఐ.)

యుద్ధంలోనూ లని కొండల్ని తీసుకుపోయి స్థైర్యం పేరుకు 'మాయపై పోయాడు' తెలుస్తోంది.

ఇతన్ని 27 డిసెంబర్ 1966 నాడు పోలీసులు పట్టుకున్నారు.

మహారాష్ట్రలో విద్యుచ్ఛక్తి పనివారి సమ్మె

బొంబాయి, ఫిబ్రవరి 6 : మహారాష్ట్ర విద్యుచ్ఛక్తి సంస్థ ఉద్యోగులు 17 వేలమంది, రోజువారి పని వారలు 12 వేల మంది గత అర్ధరాత్రి నుంచి సమ్మె ప్రారంభించారు.

శ్రీ బి. ఎస్. కాలేల్కర్ అవార్డును పునర్వ్యవస్థీకరించాలని వారు కోరుతున్నారు.

కాలేల్కర్ అవార్డు క్రింద వారికి 1965 సం. జనవరి నుంచి జీతాలలో 30 శాతం పెంపు లభ్యమవుతుంది.

కాని విద్యుచ్ఛక్తి బోర్డు మరో 25 శాతం పెంపు యివ్వడానికి అంగీకరించింది కాని సమ్మెకారులు 40 శాతం పెరుగుదల కోరుతున్నారు.



స్టోల్ ఎలక్ట్రిక్ మోటార్స్

ఆంధ్రప్రదేశ్ నందు డీలరు, డిస్ట్రిబ్యూటర్లు, జిల్లావారిగా కావలెను

— వివరములకు సంప్రదించండి —

స్టోల్ మోటార్ కంపెనీ,

గోపాల్ బాగ్, కోయంబత్తూరు-18. (దక్షిణ ఇండియా)

ఫోన్ : 25957. తంతి : STOLL

జర్మనులచే శిక్షణపొందిన సాంకేతిక నిపుణులచే తయారయినవి.

NALIN—SMC

"పదేళ్లుగా వుంది ఫిలిప్స్ రేడియో నా వద్ద - నేటికీ అద్భుతమైన అదే శబ్ద మాధుర్యం ! (కొంత నా ప్రభావమూ వుంది - దాన్ని నేనెంతో జాగ్రత్తగా చూచేవాడ్ని)"

అందుకు సందేహములేదు - నిజంగా రేడియోలు తయారుచేయడంలో ఫిలిప్స్ నిర్దేహస్తులు. శబ్ద ప్రసారం రేడియోలో అంత స్పష్టంగా, శ్రావ్యంగా వుంటుందని నేనెప్పుడూ అనుకోలేదు. నా ఫిలిప్స్ అలాగే వినిపిస్తుంది అంతేకాదు. నాక్కావల్సిన స్టేషన్లు ఇట్టే దొరుకుతాయి. అద్భుతంగా పనిచేస్తుంది. నిస్సందేహంగా నమ్మదగిన రేడియో నా మిత్రులంద

గంటల పంచాంగం

శ్రీ వరాభవనామము పుష్య. బ. త్రయోదశి 1967 సం. ఫిబ్రవరి 7 మంగళ వారం: త్రయోదశి రా. 2.11 పూ. షా ఉ. 6.59, నక్షత్రం: వ. 3.24 మొదలు 5.5 వరకు.

1967 సం. ఫిబ్రవరి 8 బుధవారం. బహుళ చతుర్దశి: వ. 3.0 ఉ. షా: వ. 8.15. నక్షత్రం: 12.31 మొదలు 2.13 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
తరవాత యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి పేయకుమీ
సరాయణము పరమ ధర్మ సద్గుణ కల్పన్.
(మహాభారతము

శ్రీ వికారివారము. పుష్య. బ. త్రయోదశి మంగళ వారం

కేంద్రం పథకాలు: రాష్ట్రాలకు పరటా

—:o:—

కేంద్రం కొన్ని కార్యక్రమాలను అలోచించి, ప్రణాళికలు తయారు చేసి, వానిని రాష్ట్ర రంగానికి కేటాయించడం జరుగుతూ ఉన్నదనే. ఇప్పుడు మరికొన్ని అటువంటి పథకాలనుగూడా రాష్ట్రాలకు కేటాయించడానికి ప్రణాళికా సంఘం నిశ్చయించినట్లు తెలియవస్తూఉంది. ఇది ఒక విధంగా మంచిదే అయినా, రాష్ట్రాలలో అవసరమైన కార్యక్రమాలకు అడ్డు వచ్చేవిగా కాని రాష్ట్రాలు ఆ ఖర్చును భరించవలసిన అవసరం ఉన్నవిగా కాని కాకుండా ఉండటం అవసరం.

ఇంతవరకు, వ్యవసాయము, విద్య, ప్రజారోగ్య రంగాలకు సంబంధించిన కార్యక్రమాలను రాష్ట్రాలకు బదిలీ చేస్తూ వచ్చారు. వీటిలో కొన్ని కార్యక్రమాలపై అయ్యే ఖర్చులో కేంద్రము భరిస్తూ ఇంది కొన్నింటిపై రాష్ట్రాలు కొంత ఖర్చునూ, కేంద్రం కొంత ఖర్చునూ భరిస్తూ వస్తున్నాయి. ఇప్పుడు మరి కొన్ని కేంద్ర కార్యక్రమాలను రాష్ట్రాలకు బదిలీచేసి, వానిని రాష్ట్ర ప్రణాళికలలో విలీనం చేసివేస్తారని అంటున్నారు. ఇంతవరకు జరుగుతున్న ఆలోచనలనుబట్టి ఈ కార్యక్రమాలు అమలుకు అయ్యే ఖర్చులో కొంత కేంద్రము, కొంత రాష్ట్రాలు భరించవలసిన పద్ధతి ఉంది కాని ఈ భరించడం వ్యవహారం రాష్ట్రాలకు చిక్కుగా పరిణమించవచ్చు.

కేంద్రం తాను చేసి పెడ్తానని అంటే దలచుకున్న కార్యక్రమాలను తన ఖర్చుతో నడిపించి ఇవ్వడే రాష్ట్రాలకు కలిసి వస్తుంది. ఆ కార్యక్రమాలు వస్తూత్పాదన సమర్థమైనవైనా కూడా ఉండాలి అంతేగాని, ఏవో కార్యక్రమాలను తెచ్చి రాష్ట్రాల నెత్తిన కొట్టి, మీరు నిర్వహించండి అన్న పద్ధతులలో మాత్రం ఉండకూడదు.

ఇటువంటి కార్యక్రమాలు ఆయా రాష్ట్రాలకు తగినవి ఉపయోగపడేవి అయి గూడా ఉండాలి కాని ఎక్కువ లాభం కన్నా నష్టం ఎక్కువ జరుగుతుంది ఇప్పటికే రాష్ట్రాల మధ్య అభివృద్ధిలో తారతమ్యాలు అధికం అయి, బహుకాల అసమసమస్యలను సృష్టించి ఉన్నాయి ప్రణాళికా సంఘం ఏమి, కేంద్ర ప్రభుత్వం ఏమి ఇటువంటి తారతమ్యాలను చక్కబెట్టగలిగినవి కావు. కాని ఎక్కువలో ఇవి కూడా పోనుపోను రాష్ట్రాలకు సమస్యల క్రింద పరిణమించగలవు.

జైపూర్‌లో గాయక బృందాలకు గిరాకీ

ఎన్నికల ప్రచారం సందర్భంగా

జైపూర్, ఫిబ్రవరి 6: జైపూర్‌లో ఎన్నికల సభలకు గాయకులకు గిరాకీ ఎక్కువైంది. అయితే వీరు భక్తి గీతాలు పాడరు. ప్రధాన అతిథులు వచ్చే వరకు జనాన్ని అలరించేందుకు సినిమా పాటలు పాడతారు. ఈ గాయక బృందాలు గంటకు వంద రూపాయలుదాకా పుచ్చుకొంటున్నవి. ఇందుకోసం ముఖ్య కళాకారుని బృందాన్ని గుత్తకు తీసుకున్న పార్టీలలో స్వతంత్ర పార్టీ ఒకటి.

ఈ ఎన్నికల సందర్భంగా ఆటోరిక్షాలకు కూడా గిరాకీ పెరిగింది. ప్రతి ఆటోరిక్షా పార్టీ పతాకాన్ని తగిలించుకొని, గాయక బృందాలను తోడు తీసుకొని ప్రచార గీతాలాపనతో వీధులలో తిరుగుతూ, పోట్లకై విజ్ఞప్తి చేస్తుంది.

చిన్న సందులలోను, జనసమ్మర్దం కల ప్రాంతాలలో కూడా ఆటోరిక్షాలు తేలికగా తిరగ గలవు కనుక ఎన్నికల ప్రచారానికి వీటిని ఏర్పాటు చేశారు.

మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్‌కు పూర్తి విజయం

మిశ్రా దృఢవిశ్వాసం

రాయ్‌పూర్, ఫిబ్రవరి 6: మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ 'బలీయమైన' విజయాన్ని సాధించగలదని, తమ దృఢవిశ్వాసమని, ముఖ్యమంత్రి శ్రీ డి. పి. మిశ్రా మొన్న యిక్కడ అన్నారు.

పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ, 'పతాకాలు చూపినప్పుడు ప్రజలు కళ్లు మూసుకుంటారని' ఆయన అన్నారు.

240కి పైగా విధాన సభ స్థానాలను, మిగిలిన 35 లోక్‌సభ స్థానాలను కాంగ్రెస్ గెలుచుకో గలదని ఆయన చెప్పారు. సంయుక్త సోషలిస్ట్ పార్టీ దారుణంగా దెబ్బ తినగలదనీ, 'ఆ తర్వాతి స్థానం' ప్రజా సోషలిస్టు పార్టీకి వస్తుందని ఆయన అన్నారు. జనసంఘం తన ముందటి స్థానాన్ని తిరిగి సంపాదించుకొనవచ్చునని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఆ పార్టీ పరిస్థితి మెరుగు పడదని ఆయన చెప్పారు. మూడు చోట్ల మాత్రమే పోటీ చేస్తున్న జనకాంగ్రెస్‌కు 'ఎక్కడా చోటు ఉండదు'న్నారు.

గ్వాలియర్ మహారాణి ఆసమాసి రాజకీయాలు ప్రజలను పెద్దగా ప్రభావితం చేయవనీ, ఆమె పరాజయం పొందుటందనీ శ్రీ మిశ్రా చెప్పారు. ఆమె పోటీ చేస్తున్న కరేరా నియోజక వర్గంలో కాంగ్రెస్ విజయం సంప్రదాయంగా వస్తున్నదన్నారు.

(యు. ఎన్. ఐ)

తిరిగి రూపాయి విలువ తగ్గింపు

కృష్ణమీనన్ హెచ్చరిక

బొంబాయి, ఫిబ్రవరి 6: అమెరికా ఒత్తిడి కారణంగా సమీప భవిష్యత్తులో రూపాయి మారకం విలువను తిరిగి తగ్గించే అవకాశం కలదని, మాజీ రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ విన్నవించుకున్నారు.

కల్యాణ్‌లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ప్రసంగిస్తూ, పరిశ్రమలపై ప్రభుత్వ యాజమాన్యం ఏర్పడినందువల్ల పారిశ్రామికాభివృద్ధి వర్ధిల్లదనీ, వినియోగదారు, కార్మికుడు, ప్రజానీకం సమాన అధికారులతో వ్యవహరించగల విధంగా పరిశ్రమలను 'సాంఘికీకరణ' చేయాలని ఆయన సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల కరవుభత్యం పెంపుదల ప్రతిపాదనను ప్రస్తావిస్తూ, కరవుభత్యం పెంపుదలవల్ల సమస్య పరిష్కృతం కాదనీ, ఆహారధాన్యాల పేకరణ, పంపిణీవల్ల మాత్రమే ఈ సమస్య పరిష్కృతమవుతుందనీ ఆయన చెప్పారు.

ప్రజాస్వామ్య సోషలిజం బలపడేందుకు అభ్యర్థులు రాజకీయ పక్షాలచే కాక వోటర్లచే ప్రతిపాదించబడాలని శ్రీ కృష్ణమీనన్ అన్నారు.

ఎస్. ఎల్. ఎస్. నాయకుడు శ్రీ ధులప్ మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమంలోనూ, ఆ తర్వాత విదేశ వ్యవహారాల శాఖలోను శ్రీ కృష్ణమీనన్ కృషిని వివరించారు.

ప్రముఖ తెలుగు నటుడు శ్రీ బలరాజు సూటి కూడా ప్రసంగించారు. సభకు 25 వేలమంది ప్రజలు హాజరైనారు.

బహు చిన్న పోలింగ్ కేంద్రం

కాకినాడ్ ఫిబ్రవరి 5— దేశం మొత్తం మీద పోలింగ్ కేంద్రాలన్నింటికన్నా చాలా చిన్న పోలింగ్ కేంద్రం అరేబియా సముద్రంలోని ఒక్కదీవులలో బిత్రా అనే దీవిలో వున్నది.

ఈ 20 దీవులలోను ఒకటైన 'బిత్రా' దీవిలో భూమి మొత్తం 26 ఎకరాలు. మొత్తం జనాభా 85 మంది. వోటర్ల సంఖ్య 50 మాత్రమే.

తారతమ్యాలను చక్కబెట్టడానికి కృషి చేయవలసి ఉంటుంది ఇప్పుడు రాష్ట్రాలకు బదిలీ చేస్తున్న కార్యక్రమాలు ఇటువంటివి — అలాగా ఈ తారతమ్యాలను చక్కబెట్టగలిగినవి అయితే ఇబ్బంది లేదు. కాని ఎక్కువలో ఇవి కూడా పోనుపోను రాష్ట్రాలకు సమస్యల క్రింద పరిణమించగలవు.

ఎన్నికల చిత్రం 8

తూర్పు గోదావరి జిల్లాలో కాంగ్రెసు వైపు మొగ్గు

స్వాతంత్ర్యోద్యమంలో ప్రముఖ పాత్ర వహించినతూర్పుగోదావరిజిల్లా కొంతకాలంపాటు రాష్ట్ర రాజకీయాలకు తలమానికంగావుంది. మద్రాసు బలును పాంచూర్తి బ్రహ్మాజోస్యులు సుబ్రహ్మణ్యంవంటి త్యాగధనులు, శ్రీ కావెంకట్రావువంటి రాజకీయ దురంధరుడు, శ్రీ పట్టంరాజువంటి దేశభక్తులను తూర్పు గోదావరిజిల్లా ఆంధ్రదేశానికి సమర్పించింది. ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరి ప్రకాశంగారు తమ రాజకీయ జీవితాన్ని ఈ జిల్లా లోనే ప్రారంభించారు. కాంగ్రెస్‌కు ఈ జిల్లా కంచుకోట. అయితే ఇంతవరకు ఎన్నికల రంగంలో ఇక్కడ విస్తృత ఏర్పడింది. ప్రజలలో ఒక అనిర్వచనీయమైన ఆవేదన కనిపిస్తున్నది. ఇందుకు కారణాలు అనేకం. పోటీ చేసే అభ్యర్థుల సంఖ్య తక్కువగా లేదు. జిల్లా సంపన్నమైనది. ఆర్థిక చిక్కులు వున్న అభ్యర్థులు కూడా తక్కువగా ఉన్నారు. అయితే ఒక విధమైన మందకొడితనం కన్పిస్తున్నది. ఇంత చైతన్యవంతమైన జిల్లాలో కాంగ్రెస్ ప్రచారం ఏమీ సాగడం లేదు. 4,5 నియోజకవర్గాలలో మినహాయిస్తే ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థులు పెద్దగా ప్రచారం చేయడం లేదు. పిఠాపురం, సామర్లకోట నియోజక వర్గాలకు అదిలో నిర్ణయించబడిన కాంగ్రెస్ అభ్యర్థులు, తమకు టిక్కెట్లు అక్కరలేదని తెలియజేశారు. అదేవిధంగా యువకుడు, ప్రస్తుతం శాసన సభ్యుడుగా ఉన్న శ్రీ వంతం పద్మనాభం పెద్దాపురం సీటు యిస్తామన్నా అక్కరలేదని తెలియజేశారు. పెద్దాపురం నియోజకవర్గంలో ఆయనకు బలం వున్న 30 గ్రామాలను జగ్గంపేటనియోజకవర్గంలో కలపడం జరిగింది. రాజమండ్రి మినహా పట్టణ ప్రాంతాల్లో కాంగ్రెస్‌కు వ్యతిరేకత వుంది. పల్లె సీమలు కాంగ్రెస్ కోటలుగానే నిలిచిపోయాయి. ఈ గుప్త విధిని కాంగ్రెస్‌వాదులు వినియోగించుకోలేకపోతున్నారు. జిల్లా అంతటా పర్యటిస్తే ప్రతిచోట ఎస్. జి. ఒ.ల సమ్మె, విద్యుచ్ఛక్తి కార్మికుల సమ్మెగురించిన పోస్టర్లు గ్రామాలలో సహితం కన్పిస్తాయి. ఆ మాత్రమైనా కాంగ్రెస్ ప్రచారం లేకపోవడం ఆశ్చర్యం కలిగిస్తున్నది. ఇతర చోట్లవలెనే ఈ జిల్లాలో కూడా కాంగ్రెస్‌లో విభేదాలు వున్నాయి. పరస్పర, బలప్రదర్శన ఏర్పాటు అయింది. అంతా పోరాటం లోపాయికారీగా జరిగిపోతోంది. ఇది కొంత సుగుణంగా పరిగణించవచ్చు. ఇటీవల జరిగిన జిల్లా కాంగ్రెస్ సమావేశాలలో ఎన్నికలకు సంబంధించినంతవరకు ఐక్యంగా ప్రతిపక్షాలతో పోరాడాలనే నిర్ణయం జరిగింది ఉభయ వర్గాల తరపున ఎన్నికల ప్రచారం నిర్వహణా బాధ్యత శాసనసభలో సభ్యుడు శ్రీ రుద్రరాజ రామలింగరాజకు అప్పగించాలని నిర్ణయింపబడినది. అయితే ఆయనకు అందరూ సహకరిస్తున్నారా అన్న విషయం సందేహాస్పదంగానే వుంది. ఈ జిల్లాకు చెందిన మంత్రి శ్రీ తోట రామస్వామి ఈ ఎన్నికల్లో పోటీ చేయడం లేదు. కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో మొదటిసారిగా ఈ పర్యాయం కాకినాడ సభలోనే అల్లరి జరిగింది. రెండవ సారి కూడా అదే పట్టణంలో కాంగ్రెస్ సభలో రాళ్ళ వర్షం కురిసింది.

ఈ జిల్లా పరిషత్తు, జిల్లా కాంగ్రెస్ ప్రత్యర్థివర్గం చేతిలో వున్నాయి. అయితే రెండు వర్గాలకు సాంతవ కుదరడం లేదు. పి. సి. సి. అధ్యక్షుని పర్యటన విషయం జిల్లా కాంగ్రెస్‌కు తెలియ చేయలేదనే ఫిర్యాదు వుంది. అలాగే ఎన్నికల ప్రచార కరపత్రాలు, సాహిత్యం జిల్లా కాంగ్రెస్ కమిటీకి ప్రదేశ్ కాంగ్రెస్ సరఫరా చేయలేదని తెలుస్తున్నది.

1962 ఎన్నికల్లో ఈ జిల్లాలో కాంగ్రెస్ అఖండమైన మెజారిటీతో 17 స్థానాలు గెల్చుకొన్నది. కమ్యూనిస్టు పార్టీ ఒక స్థానం, ఇండిపెండెంట్ 2 స్థానాలు గెల్చుకొన్నారు. ఒక ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ కుడి పూడి సూర్యనారాయణ మరణంవలన ఏర్పడిన ఖాళీలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ రామభద్రరాజా ఎన్నికయ్యారు. రామచంద్రపురంనుంచి ఎన్నికైన ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ నందివాడ సత్యనారాయణరావు కాంగ్రెస్‌లో చేరారు. ఆయన తిరిగి కాంగ్రెస్ అభ్యర్థిగా అదే నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు.

కాకినాడలో తీవ్ర పోటీ

కాకినాడ శాసనసభ స్థానానికి శ్రీయుతులు దంటు భాస్కరరావు (కాం) సుంకర అప్పారావు (ఇండి) సి. వి. కె. రావు (ఇండి) వి. వెంకటరమణ (జనసంఘం) పోటీ చేస్తున్నారు. ఇందులో శ్రీయుతులు భాస్కరరావు అప్పారావు, సి. వి. కె. రావులనలు ముగ్గురూ కాకినాడ పురపాలకసంఘం అధ్యక్షులుగా పని చేసినవారే. ముగ్గురూ పలుకుబడి కలవారు. పోటీ వీరి ముగ్గురు మధ్య కేంద్రీకృతమయింది. శ్రీ అప్పారావు కాంగ్రెస్‌వాది. ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్నారు. ఆయనకు కాంగ్రెసులోని ప్రత్యర్థివర్గంతోడ్పాటు వున్నట్టు చెప్పుకొంటున్నారు. శ్రీ అప్పారావు కాంగ్రెస్ తరపున చైర్మన్‌గా ఉండగా ఆయనపై శ్రీ భాస్కరరావు రెండుసార్లు అవిశ్వాసం ప్రతిపాదించి, యత్నం చేశారని అందుచే వారిద్దరికీ అభిప్రాయ భేదాలు వున్నాయని చెబుతున్నారు. ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ వ్యతిరేకత బాగా కన్పిస్తున్నది.

కాకినాడ శాసనసభ స్థానానికి బలీయమైన అభ్యర్థుల్లో శ్రీ సి. వి. కె. రావు ఒకరు. ఈయనకు కార్మిక వర్గాల్లో మంచి పలుకుబడింది. కాకినాడలో ఈయన అండ లేకపోతే కమ్యూనిస్టుపార్టీలకు స్థానం లేదు. అందుచే వారు ఈయనను బలపరుస్తున్నారు. గత ఎన్నికల్లో శ్రీ సి. వి. కె. రావును రెండువేల వోట్ల లేదతో శ్రీ దంటు భాస్కరరావు వోడించారు. ఇప్పుడు పురపాలకసంఘం మాజీ అధ్యక్షులు ముగ్గురుమధ్య పోటీ తీవ్రంగా ఉంది. ప్రజల తీర్పు ఎట్లా ఉంటుందో వేచి చూడవలసిందే.

సంపర

సంపర శాసనసభ నియోజకవర్గంలో శ్రీయుతులు చెరుకువాడ వెంకటరత్నం (కాం) దేవిపెట్టి చలపతిరావు (ఇండి) కొండేపూడి వేణుగోపాలస్వామి (మితవాద కమ్యూనిస్టు) నాగిరెడ్డి సత్యనారాయణ (ఇండి) ఎన్. సత్యనారాయణరెడ్డి (ఇండి) గారలు పోటీ చేస్తున్నారు. శ్రీ నాగిరెడ్డి సత్యనారాయణను కాంగ్రెస్‌లోని ప్రత్యర్థివర్గంవారు బలపరుస్తున్నారు.

శ్రీ చలపతిరావు కాకినాడ పురపాలక సంఘం మాజీ ఉపాధ్యక్షుడు. ఈయన కాంగ్రెస్‌వాది. ఈ నియోజకవర్గం అభ్యర్థుల ప్రచార నిమిత్తం చాల ప్రాంతం తిరగవలసి వుంది. నియోజకవర్గం ఏర్పాటు అస్వస్థంగా వుంది. కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ చెరుకువాడ వెంకటరత్నం సామాన్య కార్యకర్తగా పైకి వచ్చారు. ప్రత్యర్థివర్గం గట్టిగా పని చేయకపోతే ఈ స్థానం కాంగ్రెస్‌వశం అవుతుంది.

పిఠాపురం

పిఠాపురం శాసనసభ స్థానానికి శ్రీయుతులు యార్లగడ్డ సూర్యనారాయణమూర్తి (కాం) మొగలి సూర్యారావు (మితవాద కమ్యూనిస్టు) పేకేటి తమ్మిరాజు (ప్రజాపార్టీ) సానబోయిన సుబ్బారావు (ఇండి) పోటీ చేస్తున్నారు. ఈ నియోజకవర్గంలో లోగడ ఎన్నికైన శ్రీ రావు భావన్న (కాం) ఈ సారి టికెట్ నిరాకరించారు. పోటీ కాంగ్రెసీ అభ్యర్థికి, ప్రజాపార్టీ అభ్యర్థి శ్రీ తమ్మిరాజు మధ్య జరుగుతోంది. గత ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీభావన్న ప్రజాపార్టీ అభ్యర్థి శ్రీ తమ్మిరాజుపై 7500 వోట్ల మెజారిటీతో గెలుపొందారు. ఈ సారి ప్రజాపార్టీ అభ్యర్థి తరపున ప్రచారం ఉధృతంగా సాగుతున్నది. కమ్యూనిస్టు అభ్యర్థి కూడా గట్టిగా కృషి చేస్తున్నారు.

పెద్దాపురం

పెద్దాపురం శాసనసభ నియోజకవర్గంలో శ్రీయుతులు కొండపల్లి కృష్ణమూర్తి (కాం) పుండపల్లి నారాయణమూర్తి (మితవాద కమ్యూనిస్టు) ఎం. సోమాచారి (అతివాద కమ్యూనిస్టు) సదాయం వీరరాజు (ఇండి) అలిక చినవీరభద్రం (స్వతంత్రపార్టీ) పోటీ చేస్తున్నారు. మితవాద కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ నారాయణమూర్తి సామర్లకోట పురపాలక సంఘం అధ్యక్షుడు. లోగడ ఒకసారి పోటీ చేశారు. పెద్దాపురం నియోజక వర్గంలో రెండు మునిసిపాలిటీలు ఈ సారి చేరాయి. అవి పిఠాపురం, సామర్లకోట. లోగడ సామర్లకోట నియోజకవర్గం రద్దయింది. కొత్తగా సంపర నియోజకవర్గం ఏర్పడింది.

పెద్దాపురంలో పోటీ చేస్తున్న ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ సదాయం వీరరాజు కాంగ్రెస్‌వాది. మంచి పక్క. పలుకుబడి వున్నవారు. ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు బలంగల 20 గ్రామాలు జగ్గంపేట నియోజకవర్గంలోనికి పోయాయి. పెద్దాపురం పట్టణంలో స్వతంత్ర పార్టీ అభ్యర్థి కొన్ని వోట్లు సంపాదించే అవకాశం వుంది. లోగడ ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ వంతం పద్మనాభం 23,427 వోట్ల మెజారిటితో గెలుపొందారు. ప్రత్యర్థులకు ధరావతు పోయింది. శ్రీ పద్మనాభం ఈ సారి కాంగ్రెస్ టికెట్ నిరాకరించారు. ఇక్కడ ప్రస్తుతం కాంగ్రెస్, మితవాద కమ్యూనిస్టు, ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ వీరరాజుమధ్య పోటీ తీవ్రంగా వుంది.

జగ్గంపేట

జగ్గంపేట శాసనసభ నియోజకవర్గంలో శ్రీయుతులు వడ్డి ముత్యాలరావు (కాం) పంతం కామరాజు (ఇం) కందుల వరసింహారావు (ఇండి) పోటీ చేస్తున్నారు. శ్రీ ముత్యాలరావు ప్రస్తుతం ఈ స్థానానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. యువకుడు. విద్యావంతుడు. ఈయన ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ కామరాజుతో తీవ్ర పోటీని ఎదుర్కొంటున్నారు. శ్రీ కామరాజు లోగడ తాలూకా బోర్డు అధ్యక్షుడుగా పని చేశారు. మంత్రి శ్రీ తోట రామస్వామి సోదరులు శ్రీ కామరాజు తరపున ప్రచారం సాగించడం కొంత మందికి ఆందోళన కల్గిస్తున్నది. లోగడ శ్రీ ముత్యాలరావు 3400 మెజారిటితో గెలుపొందారు. రంగంపేట సమితి అధ్యక్షుడు శ్రీ వి. వి. లక్ష్మీపతిరావు కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి తీవ్ర కృషి చేస్తున్నారు.

ప్రత్తిపాడు

ప్రత్తిపాడు శాసనసభ నియోజకవర్గంలో శ్రీ పరుచూరి జోగిరాజు (కాం) శ్రీ ముద్రగడ వీరరాఘవరావు (ఇండి) మధ్య ముఖాముఖి పోటీ జరుగుతోంది. శ్రీ వీరరాఘవరావు ప్రస్తుతం ఈ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇక్కడ శ్రీ వీరరాఘవరావు గత ఎన్నికల్లో 13403 వోట్ల మెజారిటితో గెలుపొందారు. ఇప్పుడు శ్రీ వీరరాఘవరావుకు కాంగ్రెస్‌లోని ప్రత్యర్థివర్గం తోడ్పాటుకూడా లభిస్తున్నట్లు చెబుతున్నారు. మంత్రి శ్రీ తోట రామస్వామి స్వయంగా కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ జోగిరాజు విజయంకోసం కృషి చేస్తున్నారు. ప్రస్తుతం అంచనాల ప్రకారం ఈ స్థానంలో తిరిగి ఇండిపెండెంట్ అభ్యర్థికే ఎక్కువ అవకాశాలు కనిపిస్తున్నాయి.

తుని

తుని శాసనసభ నియోజకవర్గంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ రాజా పట్టాభి వెంకటకృష్ణం రాజబహదూర్ రాష్ట్ర ప్రజాసోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ కాజనార్దనరావుకు మధ్య ముఖాముఖి పోటీ తీవ్రస్థాయిలో జరుగుతోంది. గత ఎన్నికలో

[ఆంధ్రపత్రిక ప్రత్యేకప్రతినిధి]

కూడా వీరిద్దరిమధ్య ముఖాముఖి పోటీ జరిగింది. శ్రీ కృష్ణంరాజబహదూర్ 8 వేల మెజారిటితో గెలుపొందారు. ఇది రాజాగారికి పలుకుబడిగల ప్రాంతంగా వుండేది. గత ఎన్నికలోపే ఆయన వాయకత్వానికి కొంత ప్రతిఘటన వచ్చింది. శ్రీ కాజా జనార్దనరావు నుంచి వత్తిడి, జనాన్ని బాగా ఆకర్షించగల వ్యక్తి. గత ఎన్నికల్లో ఈయనకు వచనరుల లోపం కనిపించింది. ఇప్పుడు ఆ లోపంవున్నా ప్రజాదరణ ఎక్కువగా కనిపిస్తోంది. అంతేగాక కాంగ్రెస్‌లోని ఒక వర్గంవారు శ్రీ జనార్దనరావును బలపరుస్తున్నారు. ఉక్కు కర్మాగారం ఉద్యమంలో శ్రీ జనార్దనరావు కాకినాడలో ప్రభుత్వ దమనకాండకు గురి అయ్యారు. ఇవన్నీ ఆయ నభ్యర్థిత్వానికి మరింత బలం చేకూర్చాయని జనం అంటున్నారు. తుని పట్టణంలోనే శ్రీ జనార్దనరావు తరపున ఇప్పుడు యువకులు లఘుపత్రికలు పని చేస్తున్నారు. శ్రీ కృష్ణంరాజు బహదూర్ ఈసారి గట్టి యత్నమే చేస్తున్నారు.

కాకినాడ లోక్‌సభ

కాకినాడ లోక్‌సభ స్థానానికి శ్రీ మొసలి కంటి తిరుమలరావు (కాం) శ్రీ పి. ఎస్. శర్మ (మితవాద కమ్యూనిస్టు) శ్రీ కొంతి చింతా పార్థతి (ఇండి) పోటీ చేస్తున్నారు. పోటీ ప్రధానంగా శ్రీ తిరుమలరావు, శ్రీ శర్మమధ్య జరుగుతోంది. శ్రీ తిరుమలరావు భిన్నలోకాలు జరుగుతున్నాయి పక్షాలు ముఖ్యంగా ధర్మతేజ వ్యవహారంపై వచ్చే ప్రశ్నలు ఎదుర్కోవలసివస్తున్నది. జయంతికంపెనీ వ్యవహారాలు ఇక్కడ ప్రజలకు బాగా అవగాహన కలిగినట్లు కనిపిస్తున్నది. ప్రజాధనం దుర్వినియోగంపట్ల ప్రజలు ఆందోళన చెందడంలో పాడపాటు లేదు.

పట్టణ ప్రాంతాల్లో కాంగ్రెస్‌పట్ల తీవ్ర వ్యతిరేకతవున్నా గ్రామీణ ప్రాంతాలు కాంగ్రెస్‌కు కంచుకోటలుగానే వున్నాయి. శ్రీ శర్మ ప్రచారం ఉధృతంగా సాగిస్తున్నారు. కాంగ్రెస్ వ్యతిరేకతను ఈయన తనకు అనుకూలంగా మార్చుకోగలుగుతున్నారు. గత ఎన్నికల్లో శ్రీ తిరుమలరావు ఈ నియోజకవర్గంనుంచి 19 వేల మెజారిటీతో గెలుపొందారు. ఈ పార్లమెంటరీ నియోజకవర్గంలోని శాసనసభ అభ్యర్థులు సహితం రెండవ వోటు(లోక్‌సభకు) పరించి పట్టించుకోవడం లేదనే విషయం అందరూ అంగీకరిస్తున్నారు. ఇక్కడ ప్రస్తుత పరిస్థితిలో మార్పు రాకపోతే కాంగ్రెస్ గెలుపు అనుమానాస్పదమేనని చెప్పవలసి ఉంటుంది.

రాజమండ్రి

రాజమండ్రి శాసనసభ స్థానానికి శ్రీయుతులు పోతుల వీరభద్రరావు (కాం) చిట్టూరి ప్రభాకరచౌదరి(మితవాద కమ్యూనిస్టు) ఎం. బి. బి. ఎస్. ఆర్. శర్మ (ఇం) శ్రీ కాకోలు సత్యానందం(ఇండి)బి.రమలింగేశ్వరరావు (ఇం) పోటీ చేస్తున్నారు. శ్రీ వీరభద్రరావు ప్రస్తుతం ఈ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. శ్రీ వీరభద్రరావు గత ఎన్నికల్లో 3500 వోట్ల మెజారిటీతో ఇక్కడ గెలుపొందారు. ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ ఎం. బి. బి. ఎస్. ఆర్. శర్మను అతివాద కమ్యూనిస్టుపార్టీ బలపరుస్తున్నది. అందువల్ల శ్రీ ప్రభాకరచౌదరి వోట్లు చీలుతాయి. పరో ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ సత్యానందం జనసంఘంలో పుండేవారు. ఇండిపెండెంట్‌గా పోటీ చేయడంవల్ల ఆయనకు మరి కొన్ని వోట్లు సంపాదించే అవకాశం వుంది. పోటీ మాత్రం శ్రీ వీరభద్రరావు, శ్రీ ప్రభాకరచౌదరి మధ్య కేంద్రీకృతమైనట్లు అయింది.

బూరుగుపూడి

శ్రీయుతులు కాండ్రు వీరన్న (కాం) సుబ్బాం రామమోహనరావు (ఇండి) రాటాపాక వీర్రాజు (ఇండి) ఎం. రామచంద్రమూర్తి (ఇండి) పోతుమూడి సుబ్బారావు (రిపబ్లికన్) ఈ శాసనసభ నియోజకవర్గంలో పోటీ చేస్తున్నారు. శ్రీ కాండ్రు వీరన్న గత ఎన్నికల్లో కోరుకొండ నియోజకవర్గంనుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా 12, 500 వోట్ల మెజారిటితో గెలుపొందారు. ఆయన వృద్ధ కాంగ్రెస్‌వాది. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ వీరన్న ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ పెమ్మాం రామమోహనరావుకు మధ్య తీవ్రమైన పోటీ జరుగుతోంది. శ్రీ రామమోహనరావును కొందరు కాంగ్రెస్‌వాదులు బలపరుస్తున్నారు. డబ్బు ఎక్కువగా ఖర్చు అవుతున్న నియోజకవర్గాలలో ఇదొకటి. శ్రీ వీరన్నకు కోరుకొండ సమితి అధ్యక్షులు గట్టిగా సహకరించి పని చేస్తున్నారు. ఎవరు గెలిచినా స్వల్ప మెజారిటీ మాత్రమే వస్తుందని అభిజ్ఞులు అంచనా వేస్తున్నారు.

కడియం

ఈ నియోజక వర్గంలో శ్రీయుతులు బత్తిన సుబ్బారావు (కాం) ఎం. గంగరాజు(ఇం) చం! దమళ్లరాజు (ఇండి) పోటీ చేస్తున్నారు. ఇది రిజర్వ్‌డ్ స్థానం. శ్రీ బత్తిన సుబ్బారావు ప్రస్తుతం శాసన సభ్యుడుగా వున్నారు. 1955 నుంచి ఆయన ఎన్నికల్లో గెలుస్తున్నారు. సుంచిలకుబడివుంది. ఇది కాంగ్రెస్‌కు బలమైన కేంద్రం అంటూనే పోటీ ఏమీకని పించడంలేదు. ప్రత్యర్థుల ప్రచారంలో ఎట్టి పుష్టితంలేదు. తూర్పు గోదావరి జిల్లాలో కాంగ్రెసుకుళాయంగావచ్చే స్థానాల్లోఇదొకటని అనుకొంటున్నారు.

అనపర్తి

ఈ నియోజక వర్గంలో శ్రీయుతులు వల్లూరి రామకృష్ణచౌదరి (కాం) పాలచర్ల పవన రామన్న (మితవాద కమ్యూనిస్టు) గొలుగూరి వెంకటరెడ్డి (ఇండి) ఎ. అప్పారావు (జనసంఘం) గోవిందరాజులు సూర్యనారాయణ (ఇండి) పోటీ చేస్తున్నారు. గత ఎన్నికలలో కమ్యూనిస్టులకు ఈ జిల్లాలో సరియైన స్థానం ఇదొక్కటే. అప్పుడు ప్రస్తుతం మితవాద కమ్యూనిస్టు అర్థిగా వున్న శ్రీ పవన రామన్న 586 వోట్ల మెజారిటీతో గెలుపొందారు. ఇక్కడ కమ్మ, రెడ్డి కులాల పస్తావన వస్తున్నది. సంగడేటి ప్రాంతాలలో కమ్యూనిస్టులకు బలంవుంది. కాంగ్రెస్, మితవాద కమ్యూనిస్టు, ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ వెంకటరెడ్డి మధ్య పోటీ తీవ్రంగా వుంది. జిల్లాలో ప్రచారం జోరుగా సాగుతున్న నియోజకవర్గాలలో ఇదొకటి. ఇక్కడ ఎవరు నెగ్గు

గోవధ నిషేధంపై జనసంఘం దుష్ప్రచారం

ప్రధాని ఇందిరాగాంధి విమర్శ

బారాత్సి, ఫిబ్రవరి 6 : జనసంఘం యదార్థాలకు భిన్నంగా ప్రచారం చేస్తున్నదనీ ఆవు గోవధను ప్రోత్సహిస్తున్నట్లుగా నింద పూర్వకమైన పోస్టర్లను ప్రదర్శిస్తున్నదనీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి పేర్కొన్నారు.

హైదరాబాద్, రాంపూర్, బారాత్సి ఎన్నికల సభలలో ప్రధాని నిన్న ప్రసంగించారు.

దేశప్రజలలో అసంతృప్తిని కలిగించడానికి జనసంఘమానిదే బాధ్యతని ఆమె అన్నారు.

పూరీశంకరాచార్య నిరాహారదీక్ష విరమణలో ఆలస్యానికి రాజకీయపార్టీలు కారణ మన్నారు. సాధువులు చనిపోవాలని ప్రభుత్వము కోరడం లేదన్నారు.

ఉత్తరప్రదేశ్‌లో ముస్లిం మత భావాలను రెచ్చగొట్టడంవల్ల ఏర్పడిన ఇబ్బందులను ప్రస్తావిస్తూ ఇట్టి చర్యలు మన జాతి అభివృద్ధికి, దేశపునర్నిర్మాణానికి మాతన జీవితానికి, మనంచేసే కృషికి ప్రతిబంధకాలని ఆమె అన్నారు. అట్టి అభివృద్ధి నిరోధక శక్తులను ప్రజలు ఎదుర్కొనాలని ఎన్నికలలో వారిని ఓడించాలని ఆమె అన్నారు. ప్రతి పక్షాలంటే తాము అడియాసపడ్డామని ఆమె చెప్పారు. వారు రాజకీయంగా వెనుకపాటు పడినవేదంగా పర్యవసిస్తారని ఆమె అన్నారు. అనుమానాస్పదంగా వ్యవహరించే ప్రతిపక్షాలకు భవిష్యత్తు లేదన్నారు.

సుస్థిర ప్రభుత్వం ఆవశ్యకత

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 : దేశం ఎదుర్కొంటున్న విజేతీ బెదిరింపులు అంతరంగిక సమస్యలూ సుస్థితమైన సుస్థిరప్రభుత్వం పార్టీ ఆధ్వర్యంలో సుస్థిరమైన పరిపాలన నేడు అవసరమని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి చెప్పారు.

"ప్రజాస్వామ్యంలో కీలకాంశం ఒకే పార్టీ అధికారం ఉండరాదు. అంటే పాలనలోనే పరిస్థితులు విధి తమైనవి. కాగా బలహీన పడితే దేశం బలహీనపడుతుంది" అని ఎన్నికల సభలో ప్రసంగిస్తూ ఆమె చెప్పారు.

దేశం ఇంకా నిలదొక్కుకోని క్లిష్ట సమస్యలను ఎదుర్కొనవలసి ఉంది. ఏ ఇతర పార్టీ బాధ్యత పొంది ప్రజలకు సేవ చేయగల స్థితి ఇంకా దేశంలో రాలేదని ఆమె అన్నారు.

బెంగాల్, ఒరిస్సా, బీహార్‌ల పర్యటన

ప్రధాని బెంగాల్, ఒరిస్సా, బీహార్ రాష్ట్రాలలో ఎన్నికల పర్యటనకు రేపు బయలుదేరి వెడుతున్నారు.

పోరణ : ప్రభుత్వ ముసాయిదాకు సమితి విరాకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 : గోరక్షణ సమస్యపై ప్రభుత్వం రూపొందించిన ఇరారు ముసాయిదాపట్ల గోరక్షా సమితి కార్యవర్గం నేడు విరాకరించి, ఆగవసర్యను తిరిగి నేందుకు దీనిని అధిష్ఠానవర్గానికి నివేదించింది.

తమకోరకు పేట సమావేశంలో ఒక తీర్మానాన్ని ఆమోదించినట్లు సమితి ప్రతినిధి ఒకరు చెప్పారు.

గోవును, గోవంతతినిదను పూర్తిగా నిషేధించడాన్ని మాత్రప్రాయంగా ప్రభుత్వం అంగీకరిస్తున్నట్లు ఆ ముసాయిదాలో పేర్కొనడం పట్ల సమితి భావించిందని ఆయన అన్నారు.

కేరళకు 7 వేల టన్నుల బియ్యం

కొచ్చిన్ రేవుకు నౌక ఆగమనం

ఎర్నాకులం, ఫిబ్రవరి 6 : పశ్చిమ 7 టన్నుల బర్మా బియ్యాన్ని కొని ఎస్.ఎస్. ఆలమోతి కొచ్చిన్ రేవుకు నిన్న చేరింది. ఈ మొత్తము బియ్యాన్ని కేరళ గిడ్డంగి చాంబర్ ఆఫ్ ధాన్యాల కార్పొరేషన్‌వారి గిడ్డంగిలో ఇక్కడ నిల్వచేస్తారు.

బుల్లెట్లవర్షం పాక్ వైమానికుని గాయం

పాక్ రేడియో ఆరోపణ : ఢిల్లీ అధికారవర్గాలవిస్మయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 : గత గురువారం నాడు ఫిరోజ్‌పూర్ నగరంలో భారత భూభాగంలో కూల్చివేయబడిన పాకిస్తాన్ విమానం పైలట్, భారత వైమానికదళం విమానం నుంచి వెలువడిన బుల్లెట్లవల్ల గాయపడ్డాడని పాకిస్తాన్ రేడియో చేసిన ప్రకటనపట్ల ఇక్కడ అధికారవర్గాలవారు నేడు ఆశ్చర్యాన్ని వెలిబుచ్చారు.

విమానం కూలిపోయిన ప్రాంతాన్ని పరిశీలించి వచ్చిన పాకిస్తానీ వైమానిక సిబ్బందిని నివేదికను ఆధారంగా చేసుకొని పాక్ రేడియో పై ఆరోపణ చేసింది.

అయితే పాకిస్తాన్ వైమానిక సిబ్బందిని ప్రమాదప్రాంతాన్ని ఫిబ్రవరి 4 వ తేదీన సందర్శించారని, కాగా, పాక్ వైమానికుని భవితకుకాయాన్ని గురించి తేదీనే పాకిస్తానీ అధికారులకు అనుగుణంగా వ్యక్తులు టాక్సీలోనికి దిగి దురాగతానికి పాల్పడ్డారు. పోలీసులు చూస్తూనే ఉన్నారు. పోలీసులు ఇక్కడ వెళ్లి వారి ప్రాణాలను కాపాడారు.

ఎన్నికలలో పోటీ చేస్తున్న రాజ కుటుంబం

బీహార్‌లో

పాట్నా, ఫిబ్రవరి 6 : బీహార్‌లో రాష్ట్ర ఎన్నికలలో కొత్తగా ఏర్పడిన జనక్రాంతి దళ్ నాయకుడు రాజబహదూర్ కామాఖ్య నారాయణసింగ్ కుటుంబం యావత్తు పోటీ చేస్తున్నారు.

రాష్ట్ర విద్యుత్‌మంత్రితో రాజా పోటీ చేస్తున్నారు. ఆ ప్రదేశంనుంచి లోక్‌సభ స్థానాలకు, బగ్‌లందేనుంచి శాసనసభ స్థానానికి ఆయన నిలుచుంటే శ్రీమతి లలితా రాజ్యలక్ష్మి పోటీచేస్తున్నారు. హైదరాబాద్‌నుంచి లోక్‌సభాస్థానానికి, దుమ్రా, జర్హనియా జనపదాల నుంచి శాసనసభ స్థానాలకు రాజమాత శశాంక మంజీరదేవి పోటీచేస్తున్నారు.

బాత్సి, జమెవులనుంచి శాసనసభ స్థానాలకు రాజా కుమారుడు కుమార్ ఇంద్రజితేంద్ర నారాయణ్ పోటీచేస్తున్నారు.

రామ్‌పుర్ రాజబహదూర్ చిన్న సోదరుడు శ్రీ బసంత్‌నారాయణసింగ్ పాలారిబాద్‌నుంచి లోక్‌సభ స్థానానికి పోటీ చేస్తున్నారు. వారి సోదరి శ్రీమతి విజయరాజ రాజ్యపార్లమెంటరీ నియోజకవర్గంనుంచి పోటీ చేస్తున్నారు.

పరిస్థితుల్లోనూ వారు తమ ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.

జిల్లా ప్రధానాధికారి సింగ్ మినహా మిగిలిన అందరూ 1962 ఎన్నికలలో లోక్‌సభ స్థానాలకు లేదా శాసనసభ స్థానాలకు ఎన్నికయినవారే.

---:o:---

ఎన్నికలలో కడకంటా పోటీ

బక్షీ ఘులాంమహమ్మద్ ప్రకటన

జమ్మూ, ఫిబ్రవరి 6 : స్వతంత్రంగా ఎన్నికలలో 'కడకంటా పోరాడడానికి తమపార్టీ నిశ్చయించుకున్నదని జాతీయ సమావేశ నాయకుడు బక్షీ ఘులాం మహమ్మద్ ఇక్కడ ప్రకటించారు.

గతరాత్రి ఇక్కడ జరిగిన ఎన్నికల సభలో బక్షీ ప్రసంగిస్తూ, ఎన్నికలను బహిష్కరించాలని తమపార్టీ ఎన్నడూ అనుకోలేదు తన్నారు.

తమపార్టీ అభ్యర్థులకు న్యాయం జరగేదని, వలువురు అభ్యర్థి పత్రాలను ప్రోసిలేశారని ఆయన పేర్కొన్నారు.

ఎన్నికల అనంతరం వెంటనే నాయకత్వం ఎన్నిక జరగాలి

శ్రీ అతుల్యఘోష్ వివరణ : ఇందిర అభ్యర్థిత్వాన్ని బలపరచగలననిపునరుద్ఘాటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 : సార్వత్రిక ఎన్నికలు పూర్తి అయిన తరువాత సాధ్యమైనంత త్వరలో నాయకత్వం ఎన్నిక జరగాలని పశ్చిమబెంగాల్ కాంగ్రెసు నాయకుడు, ఎ.ఐ.సి.సి. కోశాధికారి శ్రీ అతుల్యఘోష్ నేడు చెప్పారు.

పార్టీ నాయకత్వానికి శ్రీమతి ఇందిరాగాంధి అభ్యర్థిత్వాన్ని తాను బలపరచగలనని ఆయన పునరుద్ఘాటించారు. అయితే ఎవరు ప్రధానిగా ఉండాలన్న సమస్యలు ఎన్నికల అనంతరం ఆలోచించవచ్చునని పత్రికావిలేఖరులు ప్రశ్నలకు సమాధానం చెబుతూ అన్నారు.

పేరు పడేదే ఎందుకు ఇందిరాగాంధిని బలపరుస్తామని చెబుతున్నానని ప్రశ్నించగా మీరు అడుగుతున్నారు గనుక అని ఆయన సమాధానం చెప్పారు.

పోటీ ఏమైనా ఉంటుందా అని ప్రశ్నించగా అది సాధ్యంకావచ్చునన్నారు ప్రజాస్వామిక దేశంలో నాయకుని పోటీద్వారా ఎన్నుకోవడం జరగదని అన్నారు.

ప్రధాని ఎన్నిక విషయంలో ముఖ్యమంత్రుల ప్రభావం ఉంటుందని తాను భావించడంలేదని శ్రీ ఘోష్ అన్నారు.

సమాధానాల ఖర్చులు రద్దుకు వచ్చే పార్లమెంటులో బిల్లు ప్రతిపాదించేవిధంగా తాను యత్నించగలన్నారు.

ఎన్నికలలో పోటీచేయడానికి కాంగ్రెసుకు నిధులు తక్కువగా ఉన్నాయని ప్రధానికి, కాంగ్రెసు అధ్యక్షునికి తాను విచారించడం జరిగిందని ఆయన చెప్పారు. 1962 లో 80 లక్షలు ఉండగా ఇప్పుడు 8.33 లక్షలు మాత్రమే ఉన్నదన్నారు.

ఈశాన్య బొంబాయిలో శ్రీ ఎస్.కె.పాటిల్‌కు విజయం లభించగలదన్నారు.

---:o:---

జోతిర్మయిబాసుకు గాయాలు

కలకత్తా పరిసరాలలో దుండగుల చర్య

